జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :317 | పేజీలు 8 | వెల : 5 | మంగళవారం 05 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# మద్యం ఆదాయమే కాదు... ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యం

**గత ప్రభుత్వంలో నాణ్యతలేని మద్యంతో ప్రజల ప్రాణాలు హరించారు.**

**మద్యం పాలసీపై అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**

అమరావతి: మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు- సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ. 35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ. 55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ. 75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ. 700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో...అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు. పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు.



**రాజకీయాల్లో లోపించిన విలువలు**

**శతజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు**

# గాంధీజీ ఆశయాలకు కట్టుబడ్డ మండలి

అమరావతి: ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశానని.. కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దివి సీమ గాంధీగా మండల వెంకట కృష్ణారావు ప్రజల గుండెల్లో ఉండిపోయారన్నారు. మండల వెంకట కృష్ణారావుతో కలిసి తాను ఎమ్మెల్యేగా పని చేశానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా ఆచరించిన వ్యక్తి మండల కృష్ణారావు అని ఆయన పేర్కొన్నారు. ఎందరో మహానుభావులకు నిలయం కృష్ణాజిల్లా అని చెప్పారు. సమాజానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా తనకు వచ్చిన ఇబ్బందిగా భావించి పని చేసిన వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు అని తెలిపారు.



**కేవలం బిసిలకే 42-శాతం రిజర్వేషన్లు**

10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

2లో..



2లో..

**నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం**

ఇందిరాభవన్‌గా నామకరణం

ఫోన్ చేసి అభినందించిన సిఎం

జాగృతి కవిత ఎవరో తెలియదు

కవిత బిసి రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

# సూపర్ సిక్స్ హామీల్లో ఉచిత బస్సు ప్రయాణం

**ఆగస్ట్ 15నుంచి అమలుకు చర్యలు: మంత్రి**

అమరావతి:సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ నెల 15 న తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకం అమల్లో ఎటు వంటి లోటుపాట్లు-, విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. వారి ఆదేశాల మేరకు ఇటు-వంటి పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్న కర్ణాటక, తమిళనాడు మరియు తెలంగాణా రాష్ట్రాల్లో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. ఈ నెల 6 వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి



ఆమోదముద్ర లబించనుందని మంత్రి తెలిపారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్థ వంతంగా అమలు పర్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగరిదన్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకశాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్లెవెలుగు , అల్ట్రా పల్లెవెలుగు, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అయితే ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపించాల్సి ఉంటు-ందన్నారు. రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74 శాతం బస్సులు అంటే 6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు.



# మహానగరంలో జోరు వాన

**తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు**

**హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన**

**నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్**

**అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక**

హైదరాబాద్: కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు.

# పిజి వైద్య కోర్సుల్లో ప్రభుత్వ కోటా

**15శాతం పనిచేసే వైద్యులకు రిజర్వ్**

**వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి**

అమరావతి:2025-26 విద్యా సంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి) వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యుల రిజర్వేషన్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించారు. 2028-29 సంవత్సరంలో ప్రభుత్వాసుపత్రుల్లో క్లినికల్,నాన్ -క్లినికల్ స్పెషలిస్టుల అవసరాలను మదింపు చేసి ప్రభుత్వం రిజర్వేషన్ కోటాపై నిర్ణయం తీసుకొంది. దీంతో పాటు- ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పి హెచ్ సీ లు ) పనిచేసే వైద్యుల ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని రిజర్వేషన్




కోటా విషయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ తెలిపారు. 2025-26 సంవత్సరంలో జరిగే పి. జి. వైద్య విద్య కోర్సుల్లో జరిగే ప్రవేశాలల్లో 7 క్లినికల్ సబ్జెక్టుల్లో ప్రభుత్వ పిహెచ్ సీ వైద్యులకు 15శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఉదయం

# కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

హైదరాబాద్: కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

# నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

నల్లగొండ: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కోట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. 'క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో మొదటి ఏడాది నేను బాధపడ్డాను. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమే. నల్లగొండ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలో పూర్తి చేస్తాం' అని మంత్రి చెప్పారు.

కేబినెట్‌లో జరగబోయే చర్చపై నేను ముందుగా మాట్లాడను. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకు వెళ్తారు. నా ఫోన్ ట్యాప్ కాలేదు. ఎపి తలపెట్టిన బనకచర్ల కట్టనివ్వం. కాళేశ్వరం నివేదికపై కేబినెట్‌లో సమగ్రంగా చర్చిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని అందరికీ తెలుసు, ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నాం. కవిత ఎవరో నాకు తెలియదు. కవిత బీసీ ధర్నా జోక్. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం. ఆర్డినెన్సును సాధిస్తాం. నారా లోకేష్‌కు రాజకీయ అవగాహన లేదు. భనకచర్లపై అవసరమైతే కేంద్రంపై కొట్లాడుతాం. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఆపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను, భూమి పూజకు సంబంధించిన వివరాలను సీఎంకు మంత్రి వివరించారు. స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ, క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేయగా.. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడారు. మీరు మరలా సీఎం కావాలని ప్రత్యేక పూజలు చేశా అని సీఎంకు మంత్రి తెలిపారు. అందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఆపై మిగతా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. నల్గొండలో 22 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రే-టె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నిర్మిస్తున్నారు. తెలంగాణ విద్యా రంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రే-టె-డ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా విప్లవాత్మక మార్పు ప్రారంభం కానుంది. పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ-పడాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు- మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు ఇక్కడ ఉంటాయని

చెప్పారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు.

# కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గించే అంశం

న్యూఢిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు.

## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్: సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సంస్థ నిర్వాహకులు ఐవీఎఫ్ చికిత్సకు వచ్చిన వారిని సరోగసి పేరిట మోసం చేసి డబ్బులు తీసుకున్నారని ఫిర్యాదులు అందాయి. పలువురు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఈ మేరకు గోపాలపురం పోలీసులు మరో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. తమకు అందించిన మెడికల్ రిపోర్టులు తీసుకొచ్చి బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. నల్గొండకు చెందిన దంపతుల నుంచి ఫెర్టిలిటీ నిర్వాహకురాలు నమ్రత రూ.44 లక్షలు కాజేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, సదానందం, చెన్నారావు, అర్చన, సురేఖపై కేసు నమోదైంది. హైదరాబాద్‌కు చెందిన బాధితురాలి ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. సరోగసి చేస్తామని బాధితురాలికి నమ్రత హార్మోన్ ఇంజక్షన్‌లు ఇచ్చింది.

కొన్ని రోజుల తర్వాత కల్యాణి గ్యాంగ్ విశాఖకు పిలిచి స్పెర్మ్ తీసుకొని పంపింది. ఈ వ్యవహారంలో సరోగసి పేరుతో రూ.18 లక్షలు కాజేశారు. ఈ ఘటనకు సంబంధించి నమ్రత, డా.విద్యులత, కల్యాణి, శేషగిరి, శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదైంది. ఎన్నారైలను కూడా నమ్రత గ్యాంగ్ మోసం చేసినట్లు- ఫిర్యాదు అందింది. బాధితుల నుంచి రూ.25 లక్షలు కాజేశారు. దీంతో నమ్రతపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన బాధితుల నుంచి ఈ గ్యాంగ్ రూ.50 లక్షలు కాజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, చెన్నారావు, సురేఖపై కేసు నమోదు చేశారు.

## అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ ప్రమాణం

**అమరావతి:** ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ప్రమాణస్వీ కారం చేయించారు. తుహిన్ నియామకంతో



హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. తుహిన్ కుమార్ స్వస్థలం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కత్తుల కవిటి గ్రామం. 1994 మార్చి 9న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఆయన పేరు నమోదైంది. 2000-2004 మధ్య హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సేవలు అందించారు. 2010-14 మధ్య జీఎంపీ తరఫున హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016-17లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

# కాంగ్రెస్ దుష్ప్రాచార్ని ఎండగట్టాలి





గజ్వెల్: కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు- చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ- ఆదివారం సమావేశమై.. చర్చింది. ఈ కమిటీ- అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ-లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్



ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే

జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం.

మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం




నివాళి అర్పించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి. సమాజంలో సగ భాగం బీసీలు ఉన్నారు. వాళ్లకు రాజకీయంగా సమ ప్రాధాన్యం దక్కాలనే ఉక్కు సంకల్పంతో ఈ దీక్ష చేపట్టాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బీసీలకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతున్నాం. అందరి ఆకాంక్ష ఒకటే.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాజపా మీద నెపం పెట్టి తప్పించు కోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై భాజపా లేవనెత్తిన అనుమానాలను సీఎం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. ముస్లింలను మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పాలి. అప్పుడు భాజపా ఎందుకు ఒప్పుకోదో మేమూ చూస్తాం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌కు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇందుకు కృషి చేయాలని కవిత అన్నారు.

# చట్టాలు కాలరాచి..నీతివాక్యాలు మాట్లాడడమా ?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటుంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకలుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు.బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు .ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించేం దుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే

ఉప ఎన్నికలు రావాలని

కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్దంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎప్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది.

# ఎర్రవల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్ కీలక సమావేశం..



సిద్దిపేట: ఎర్రవల్లి ఫాంహౌస్‌లో బీఆర్ఎస్ నేతలతో ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ అయ్యారు. మాజీ మంత్రులు హరీష్ రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కేసీఆర్ సమావేశమయ్యారు. కాళేశ్వరం నివేదిక, స్థానిక ఎన్నికలపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.గత గురువారం కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా అనుసరించాల్సిన వ్యూహాలపై బీఆర్ఎస్ కసరత్తు చేస్తోంది. కేసీఆర్.. ఎర్రవల్లి నివాసంలో ఆ పార్టీ నేతలతో సుదీర్ఘంగా భేటీ అవుతున్నారు. ఈ సమావేశాల్లో కీలక అంశాలపై చర్చించడంతో పాటు పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై కేసీఆర్ దిశా నిర్దేశం చేస్తున్నారు.మరో వైపు, ఉద్యమ పార్టీగా ప్రస్థానం ప్రారంభించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేళ్లపాటు అధికారంలో కొనసాగి ప్రస్తుతం ప్రతిపక్ష పాత్రకు పరిమితమైన బీఆర్ఎస్ కొత్త తరానికి చేరువ అయ్యేందుకు అనుసరించాల్సిన వ్యూహానికి పదును పెడుతోంది. తెలంగాణ అస్తిత్వ పోరాటాలు, రాష్ట్ర సాధన ఉద్యమంలో బీఆర్ఎస్ పాత్ర, నదీ జలాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం, బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన ఆవశ్యకత తదితరాలను విద్యార్థులు, యువతకు నూరిపోయాలని భావిస్తోంది.టీఆర్ఎస్‌గా ఆవిర్భవించి గత 25 ఏళ్లుగా బీఆర్ఎస్ సాగిస్తున్న ప్రస్థానం, ఉద్యమ నాయకుడిగా, ప్రభుత్వాధినేతగా కేసీఆర్ చేసిన కృషిని వివరించాలని భావిస్తోంది. ఈ నెల 26న హైదరాబాద్‌లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే విస్తృత స్థాయి సమావేశం తరహాలో అన్ని జిల్లా కేంద్రాల్లోనూ సదస్సులు



# రష్యాలో మళ్లీ భూకంపం.. బద్దలైన అగ్నిపర్వతం

మాస్కో: రష్యాలోని కురిల్ దీవులలో ఆదివారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.0 తీవ్రత నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ, యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ ఈ విషయాన్ని వెల్లడించాయి. రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ పలు ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించి ఎలాంటి సమాచారం తెలియలేదు. భూకంపం ధాటికి పలు నగరాల్లోని భవనాలు ఊగిపోయాయని రష్యా మీడియా తెలిపింది. ప్రజలు భయభ్రాంతులకు గురై ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది.ఇజ్రాయెల్ దాడుల్లో 18 మంది పాలస్తీనీయుల మృతి

ఇటీవల రష్యా తీరంలో భారీ



భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 8.8 తీవ్రత నమోదైంది. ఈ భారీ భూప్రకంపనల ధాటికి రష్యా, జపాన్‌తో పాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీర ప్రాంతాలను సునామీ (%ంబఖుఎఱ%) తాకింది. పసిఫిక్ ప్రాంతంలో 2011 తర్వాత ఇదే అత్యంత భారీ భూకంపమని నిపుణులు పేర్కొన్నారు. దాని ప్రభావంతోనే తాజాగా భూకంపం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బద్దలైన అగ్నిపర్వతం..

రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పంలోని క్రాషెన్నినికోవ్ అగ్నిపర్వతం శనివారం అర్ధరాత్రి బద్దలైనట్లు స్థానిక మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల సంభవించిన భారీ భూకంపం వల్ల దాదాపు 600 ఏళ్ల తర్వాత మొదటిసారి ఈ అగ్నిపర్వతం బద్దలైనట్లు రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో 6 వేల మీటర్ల ఎత్తుకు బూడిద ఎగసిపడినట్లు వెల్లడించింది. మరో ఘటనలో కమ్చట్కా ద్వీపకల్పంలోని అత్యంత చురుకైన అగ్నిపర్వతం క్ల్యుచెవ్స్కీ బద్దలైంది.

# రూ.10 లక్షల కోట్ల చేనేత ఎగుమతులే లక్ష్యం

రాయదుర్గం:రానున్న ఐదేళ్లలో చేనేత ఎగుమతులను రూ.10 లక్షల కోట్లకు తీసుకెళ్లడమే లక్ష్యంగా రాష్ట్రాలతో కలిసి కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మాదాపూర్ శిల్పారామంలో ఆదివారం కేంద్ర చేనేత శాఖ, హైదరాబాద్ వీవర్స్ సర్వీస్ సెంటర్, శిల్పారామం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.'దేశ ఎగుమతుల్లో చేనేతవే 13 శాతం. వాటి విలువ రూ.3లక్షల కోట్లుగా ఉంది. దేశ జీడీపీలో భాగస్వామ్యాన్ని ఇప్పుడున్న 2.6 నుంచి 5 శాతానికి పెంచుకోవాలి. ప్రతి నేతన్న ఇందులో భాగస్వామి కావాలి. గతంలో 7 మెగా టెక్స్‌టైల్ పార్కుల కోసం కేంద్ర క్యాబినెట్ తీర్మానం చేయగా అందులో ఒకటి రాష్ట్రానికి కేటాయించాం. వరంగల్‌లో ఏర్పాటు చేయించిన ఆ పార్కులో రూ.వేల కోట్ల పెట్టుబడులు, 2 లక్షల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభించనుంది. హ్యాండ్లూమ్ హబ్‌గా రాష్ట్రం మారుతోంది. చేనేత, అనుబంధ రంగాల్లో 48వేల మంది పనిచేస్తున్నారు.

రాష్ట్రంలో పోచంపల్లి ఇక్కత్, గద్వాల, సిద్దిపేట గొల్లభామ చీరలు, నారాయణ్‌ఖేడ్ కాటన్ చీరలు, వరంగల్ తివాచీలు తదితర ఉత్పత్తులకు కేంద్రం జియో ట్యాగింగ్ విధానాన్ని తీసుకొచ్చింది. తద్వారా వాటిని తయారు చేసే కార్మికుడి వివరాలు కొనుగోలుదారులకు తెలుస్తాయి. వారానికి ఒకసారి చేనేత దుస్తులను ధరించి నేతన్నలను ప్రోత్సహించాలి' అని కేంద్ర మంత్రి అన్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కళాకారులను సన్మానించారు. పెన్షన్ అవార్డీలకు ధ్రువపత్రాలు అందజేశారు. శిల్పారామంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర, మగ్గాల ప్రదర్శనను మంత్రి తిలకించారు. నిఫ్ట్ డైరెక్టర్ మాలిని, శిల్పారామం ప్రత్యేకాధికారి కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ క్వారీలో ఘోర ప్రమాదం..

**బాపట్ల:** జిల్లాలో ఆదివారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గ్రానైట్ క్వారీలో జరిగిన ఈ ప్రమాదంలో ఆరుగురు మృతిచెందగా.. పలువురు గాయపడ్డారు. బల్లికురవ సమీపంలోని గ్రానైట్ క్వారీలో ఒక్కసారిగా రాళ్లు విరిగిపడటంతో ఈ ప్రమాదం సంభవించింది. ప్రమాద సమయానికి క్వారీలో 16 మంది కార్మికులు పనిచేస్తున్నట్టు తెలిసింది. వీరంతా ఒడిశాకు చెందినవారిగా గుర్తించారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారికి చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తున్నారు. క్వారీలో రాళ్లు ఒక్కసారిగా పడటంతో వాటి కింద పలువురు చిక్కుకున్నారు. వీరిని బయటకు తీయడానికి ప్రయత్నిస్తున్నారు.

క్షతగాత్రులను అంబులెన్స్‌లో నర్సారావుపేట ఆసుపత్రికి తరలించినట్టు అధికారులు తెలిపారు. సత్యకృష్ణ గ్రానైట్ క్వారీలో ఒక్కసారి గ్రానైట్ శ్లాబు విరిగిపడటంతో శిథిలాల కింద కార్మికులు ఇరుక్కుపోయారు.ఇప్పటి వరకు నాలుగు మృత దేహాలను బయటకు తీసినట్టు అధికారలు తెలిపారు. బండరాళ్ల కింద చిక్కుకున్న మృత దేహాలను బయటకు తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వీటిని వెలికితీస్తే ఎన్ని మృతదేహాలు ఉన్నాయనేది స్పష్టత వస్తుంది. ఘటనపై ముఖ్యమంత్రి



న్నారా చంద్రబాబు నాయుడు స్పందించి... పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందజేయాలని అధికారులకు సూచించారు.

మొత్తం 10 మంది కార్మికులు గాయపడగా.. వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు వెల్లడించారు. క్వారీ నిర్వహాకులు సరైన భద్రతా చర్యలు తీసుకోలేదని అధికారులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. దుర్ఘఘటనపై బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీ స్థానిక అధికారులతో మాట్లాడి రెస్క్యూను వేగవంతం చేయాలని ఆదేశించారు. కాగా, గ్రానైట్ క్వారీలో తరుచూ ఇటువంటి ఘటనలు సర్వస్సాధారణంగా మారాయి. అందులో పనిచేసే కార్మికుల భద్రత కోసం యజమాన్యాలు తగిన చర్యలు తీసుకోకపోవడంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. రెండు నెలల కిందట శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టిలో ఓ గ్రానైట్ క్వారీలో ఇటువంటి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మృతి చెందగా.. ఆ సమయంలో వర్షం పడుతుంటంతో దీనిని పిడుగుపాటుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. కానీ, రాళ్లు తవ్వడానికి అమర్చిన పేలుడు పదార్థాల వల్లే ఘట న జరిగినట్టు తర్వాత పోలీసులు విచారణలో వెల్లడయ్యింది.

# ఏఐతో గంటలో శ్రీవారి దర్శనం అసంభవం..



తిరుమల: ఏఐ ఆధారిత దర్శనాలపై మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐ వినియోగించి.. సామాన్య భక్తులకు గంటలో శ్రీవారి దర్శనం అసంభవమని ఆయన తేల్చి చెప్పారు. ఏఐ టెక్నాలజీ వాడినా శ్రీవారి శీఘ్ర దర్శనం కష్టమేనని, ప్రస్తుతం వాడుతున్న విధానానికి మించి మార్పులు చేయడం సాధ్యం కాదని ఆయన తేల్చి చెప్పారు.ఏఐ వినియోగం కోసం టీటీడీ ధనాన్ని వృథా చేయొద్దని, భక్తులకు సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

తిరుమల దర్శనం కోసం నిత్యం వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. ఒక్కోసారి ఎంత రద్దీ ఉంటుందంటే.. దర్శనానికి 24 గంటల కన్నా అధిక సమయం పడుతుంది. ఈక్రమంలో టీటీడీ.. భక్తులకు సౌకర్యాల కల్పన, దర్శనం విషయంలో ఇబ్బంది కలగకుండా చూడటం కోసం అనేక చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగానే గతంలో టీటీడీ అధికారులు.. భక్తులకు త్వరగా శ్రీవారి దర్శనం కలిగేలా చూడటం కోసం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్)ని ఉపయోగించాలని నిర్ణయించింది. దీని కోసం తిరుమలలోని కంపార్ట్‌మెంట్లు, లోపలికి వెళ్లే మార్గం, బయటకు వచ్చే దారుల మధ్య ఏఐ కెమెరాలు ఏర్పాటు చేయాలని భావించింది. దీని ద్వారా అన్ని రకాల దర్శనాలు చేసుకునే భక్తుల సంఖ్యను లెక్కిస్తారు. ఈ విధానం వల్ల.. దర్శనానికి కచ్చితంగా ఎంత సమయం పడుతుందో గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. ఈక్రమంలో తిరుమలలో పూర్తి స్థాయిలో ఏఐ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి టెండర్లను కూడా పిలిచారు. అయితే ఏఐ వినియోగం కేవలం దర్శనాల కోసం మాత్రమే కాక గదులకు సంబంధించి కూడా ఉపయోగించుకోవాలని టీటీడీ భావిస్తోంది. తిరుమలలో ఏఐ వినియోగంపై టీటీడీ కసరత్తు చేస్తుండగా.. ఏఐ ఆధారిత దర్శనాల మీద మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం సంచలన వ్యాఖ్యలు చేశారు. గంటలో శ్రీవారి దర్శనం అసంభవం అన్నారు. మాజీ సీఎస్, టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం నేడు అనగా ఆదివారం నాడు.. బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీలో తీసుకొస్తున్న మార్పుల గురించి ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు. అలానే భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించే అంశంలో ఏఐ వినియోగంపైన ఎల్వీ స్పందించారు. సామాన్య భక్తులకు గంట లేదా మూడు గంటల్లో శ్రీవారి దర్శనం అసంభవమని ఆయన స్పష్టం చేశారు.

ఇందుకోసం ఏఐ టెక్నాలజీ వాడినా.. శీఘ్రదర్శనం కష్టమేనని ఆయన స్పష్టం చేశారు. శ్రీవారి దర్శనం కోసం ప్రస్తుతం వాడుతున్న విధానానికి మించి మరే రకమైన మార్పు చేసే అవకాశం లేదన్నారు. తిరుమలలో ఏఐ వినియోగం కోసం టీటీడీ ధనాన్ని వృథా చేయడం మంచిది కాదని ఎల్వీ ప్రసాద్ సూచించారు.


ఆచరణ అమలు సాధ్యం కాని ఆలోచనలకు స్వస్తి పలకాలని ఎల్వీ సుబ్రహ్మణ్యం.. టీటీడీకి సూచించారు. దీనికి బదులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారిస్తే మంచిదన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. మరి దీనిపై టీటీడీ ప్రముఖులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై కేసు నమోదు

శ్రీకాకుళం: వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై కేసు నమోదైంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై గతంలో దువ్వాడ చేసిన వ్యాఖ్యలే దీనికి కారణం. పవన్ కళ్యాణ్ చంద్రబాబు దగ్గర నెలకి రూ.50 కోట్లు తీసుకున్నారని.. అందుకే ఆయనని ప్రశ్నించడం లేదని దువ్వాడ ఆరోపించారు. దీనిపై జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు హిరమండలం పోలీస్ స్టేషన్‌లో జనసేన నాయకుడు ఒకరు ఫిర్యాదు చేయడంతో పోలీసులు దువ్వాడ మీద కేసు నమోదు చేశారు.

సంచలనాలకు కేంద్ర బిందువుగా ఉండే నేత, వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆయన మీద పోలీసులు కేసు నమోదు చేశారు. ఎందుకు కేసు నమోదు చేశారంటే.. దువ్వాడ గతంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలకు గాను ఆయన మీద కేసు నమోదు చేశారు. శ్రీకాకుళం జిల్లా, హిరమండలం పోలీస్ స్టేషన్‌లో దువ్వాడ మీద ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి తాజాగా పోలీసులు ఆయనకు నోటీసులు అందజేశారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు..

ఎన్నికలకు ముందు ఓ టీవీ చానల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ మీద సంచలన ఆరోపణలు



చేశారు. ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చానన్న పవన్ కళ్యాణ్.. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని మాత్రం ప్రశ్నించడం లేదు. ఎందుకంటే.. పవన్, చంద్రబాబు దగ్గర నెలకు రూ.50 కోట్లు తీసుకుంటున్నారు. అందుకే చంద్రబాబును ప్రశ్నించడం లేదు అని దువ్వాడ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక దువ్వాడ చేసిన వ్యాఖ్యలపై జనసైనికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈక్రమంలో చొర్లంగి జనసేన నాయకుడు వంజరాపు సింహాచలం ఈ ఏడాది మార్చి 8న శ్రీకాకుళం జిల్లా హిరమండలం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో దువ్వాడ మీద వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు.. ఎస్ఐ తెలిపారు. ఈక్రమంలో టెక్కలిలోని దువ్వాడ కార్యాలయంలో ఏఎస్ఐ చంద్రరావు దువ్వాడ శ్రీనివాస్‌కు నోటీసు అందజేశారు. ఇదిలా ఉంటే కొన్ని రోజుల క్రితం దువ్వాడ శ్రీనివాస్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి మీద ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర విభజనకు ముందు 2009 ఎన్నికల సమయంలో ఉన్న పరిస్థితులపై ఆసక్తికర అంశాలను పంచుకున్నారు. ఈ ఇంటర్వ్యూలో మెగాస్టార్ చిరంజీవితో తనకున్న అనుబంధం అలానే ప్రజారాజ్యం పార్టీ తరఫున పోటీ చేయడం వంటి అంశాల గురించి దువ్వాడ శ్రీనివాస్ ఆసక్తికర విషయాలు బయటపెట్టారు

ఎన్నికల అనంతరం చిరంజీవి తనకు కాల్ చేసి.. ఎలక్షన్‌లో పోటీ చేసి ఓడిపోయావు.. చాలా ఇబ్బంది ఉంటుంది.. నీకు కూడా బాగానే ఖర్చులు అయ్యుంటాయి.. పాపం నష్టపోయి ఉంటావు అని చెప్పి.. నా ఇంటికి డబ్బులు పంపించారు అంటూ దువ్వాడ శ్రీనివాస్ 2009 ఎన్నికల తర్వాత పరిస్థితుల్ని, చిరంజీవి తనతో చెప్పిన మాటలను గుర్తు చేసుకున్నారు.

# అన్నదాత సుఖీభవ నిధుల జమ కాలేదా..

ఏపీ: ఆగష్టు 2న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించింది. మొదటి విడతగా రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేశారు. అయితే కొంతమంది రైతుల ఖాతాలో నిధులు జమ కాలేదు. అలాంటి వారి కోసం అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. నిధులు జమ కాని రైతులు అందుకు కారణాలు తెలుసుకొని, సమస్యలు పరిష్కరించుకుంటే నిధులు జమ చేస్తామని అధికారులు తెలిపారు. ఆగస్టు 3 అనగా నేటి నుంచే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

ఏపీ రైతులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తోన్న అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2, శనివారం నాడు ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం నాడు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకంలో భాగంగా తొలి విడత రూ.7 వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశారు. సుమారు 99. 98 శాతం మంది రైతులకు అన్నదాత సుఖీభవ నిధుల జమ చేశామని అధికారులు తెలిపారు. మిగిలిన వారికి వివిధ కారణాల వల్ల నిధుల జమ ప్రక్రియ ఆగిపోయిందని వెల్లడించారు. అయితే అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత కలిగి ఉండి.. నిధులు జమ కాని రైతుల కంగారు పడాల్సిన అవసరం లేదని తెలిపారు. వీరంతా ఆగస్టు 3 అనగా నేడు ఆదివారం నుంచి అభ్యంతరాలు, సవరణలు నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం తొలి విడతలో భాగంగా శనివారం నాడు సీఎం చంద్రబాబు నాయుడు రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేశారు. దీని గురించి రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 44.75 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు పడ్డాయని తెలిపారు. మిగిలిన రైతులకు అనేక కారణాల వల్ల అన్నదాత సుఖీభవ నిధుల విడుదల ఆగిపోయిందని చెప్పారు. ఈకేవైసీ సమస్యలు ఉన్న వారు వాటిని పరిష్కరించుకుంటే పెట్టుబడి సాయం అందుతుందని తెలిపారు. అలానే ఎన్‌పీసీఐలో చురుగ్గాలేని, మ్యాప్ కాని అకౌంట్‌లను.. బ్యాంకుకు వెళ్లి యాక్టివ్ చేసుకోవాలని అధికారులు సూచించారు. అప్పుడు వీరి ఖాతాలో కూడా నగదు జమవుతుందని తెలిపారు.

అయితే నిధులు జమ కాని రైతులు కంగారు పడాల్సిన అవసరం లేదని అధికారులు సూచిస్తున్నారు. అసలు సమస్య ఏంటి.. ఎందుకు నిధులు జమ కాలేదో తెలుసుకుని.. ఆసమస్యలను పరిష్కరించుకోవాలని.. ఆ తర్వాత వారి ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ నిధులు జమ చేస్తామని అధికారులు వెల్లడించారు. వీరితో పాటు తిరస్కరణకు గురైన రైతులు.. గ్రామ రైతు సేవా కేంద్రాల్లో కంప్లైంట్ చేయవచ్చని అధికారులు వెల్లడించారు. ఈకేవైసీ సమస్యలు, ఎన్‌పీసీఐలో ఖాతాలు సక్రమంగా

లేని వారు, ఎన్నికల నియమావళి, భూయజమానులు చనిపోయాక వారసులు పాసు పుస్తకాలు పొందడంలో ఆలస్యం అయిన వారు, వెబ్ ల్యాండ్, మాజీ, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, మైనర్లు, 10 సెంట్ల కంటే తక్కువ భూమి ఉన్న రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ నిధులు జమ కాలేదని అధికారులు వెల్లడించారు.

# ఉపాధి హామీలో..

**జియో ట్యాగింగ్..అవినీతికి చెక్..!**

**ఉపాధి హామీ పథకంలో నిధుల దుర్వినియోగం.**

**కూలీల హాజరు పకడ్బందీ అమలుకు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం.**





**ఉదయం న్యూస్.నందికొట్కూరు: ఆగస్టు 4**

గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీల వలసలు అరికట్టేందుకు, ఉన్న ఊరిలోనే పనులు కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోంది. చెరువులు, కుంటలు, బావులు, కాలువల్లో పూడికతీత , రహదారుల నిర్మాణం, వర్షపు నీరు ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతల ఏర్పాటు, మొక్కలు నాటి చుట్టూ రక్షణ కంచెలు వంటి తదితర వాటితో ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తోంది.ఇప్పటికే ఉపాధి శ్రామికుల హాజరు పకడ్బందీగా అమలుకు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం (ఎన్ఎంఎంఎస్) విధానాన్ని తీసుకొచ్చింది. ఉదయం పనులకు వచ్చిన వారి ఫొటో తీయడం పూర్తి అయిన తర్వాత మరోసారి మొబైల్ ఫోన్ తో ఫొటో తీసి సదరు పోర్టల్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. సాంకేతికతను అందుబాటులోకి తెచ్చినా కొందరు అందులోని కొన్ని లొసుగులతో అక్రమార్జనకు పాల్పడుతున్నారు. చేసిన పనులే మళ్లీ చేయడం వంటివి చేస్తున్నారు. అలాంటి వాటిని పూర్తిగా అరికట్టేందుకు పారదర్శకత పెంపునకు పెద్ద పీట వేస్తూ కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంది.

పకడ్బందీగా : పనుల ఎంపిక సమయంలో గ్రామసభలు నిర్వహించి గుర్తిస్తారు. వాటి ఆమోదం, ప్రాధాన్యతతో ఎంపీడీవోలకు అక్కడి నుంచి గ్రామీణాభివృద్ధిశాఖ అధికారికి నివేదికలు చేరుతాయి. సదరు దస్త్రాలను జిల్లా కలెక్టర్ తుది పరిశీలన చేపట్టి ఆమోదం ఇవ్వనున్నారు. ఇన్ని స్థాయిల్లో పరిశీలనలు చేస్తున్నా చేసిన పనినే మళ్లీ చేసి నట్లు రికార్డులు సృష్టించడం, మరోసారి గుర్తించడం వంటివి చేస్తూ నిధుల దుర్వినియోగానికి కొందరు పాల్పడుతున్నారు. వీటికి పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేసేందుకు జియో సెన్సింగ్ విధానాన్ని రూపొందించారు.
ఒక ప్రదేశంలో పని గుర్తించే ముందుగా జియో ట్యాగింగ్ చేయనున్నారు. పని ప్రదేశం ఎంత విస్తీర్ణం, అయ్యే వ్యయం, తదితర వాటి అంచనాను టెక్నికల్ అసిస్టెంట్లు రూపొందించనున్నారు. సదరు అదికారుల ఆమోదంతో తుదిగా కలెక్టర్?కు చేరుకుంటుంది. ఒక పని చేస్తే మళ్లీ అదే దానిని చేసే వీలు లేకుండా దీన్ని రూపొందించారు. జవాబుదారీతనాన్ని మెరుగుపర్చేందుకు, హాజరు పర్యవేక్షణ, కూలీలు, పనులు, తదితర వాటిని ప్రతిఒక్కరూ తెలుసుకునేలా 'జన్ మన్ రేగా' తీసుకొచ్చారు. 'ఉపాధి'కి సంబంధించిన పూర్తి సమాచారం
 సాధారణ వ్యక్తులు తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. పారదర్శకత పెంపునకు, కూలీలు పూర్తి స్థాయిలో ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంగా ప్రభుత్వం ఈ రెండింటిని అమల్లోకి తీసుకొచ్చింది.

**ఉపాధి హామీ జాబ్ కార్డులు..**

నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలో జాబ్ కార్డుల వివరాలు ఇలా ఉన్నాయి. మండలం.. గ్రామపంచాయతీ.. జాబ్ కార్డులు.జూపాడు బంగ్లా.. 12 పంచాయతీ. 6414.కొత్తపల్లి... 12పంచాయతీ. 6860. మిడుతూరు.. 20పంచాయతీలు. 6102.నందికొట్కూరు. 12 పంచాయతీ. 6197.పగిడ్యాల. 8 పంచాయతీ. 5842. పాముల పాడు. 14పంచాయతీ. 9169.

**గ్రామ స్థాయిలో విజిలెన్స్? కమిటీలు :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు గ్రామ పంచాయతీ స్థాయిలో నిఘా పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలోనే విజిలెన్స్? కమిటీలు ఉన్నాయి. తొలిసారి గ్రామస్థాయిలో కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. సామాజిక తనిఖీ రిపోర్టులపై ఎప్పటికప్పుడు సమీక్షలు జరిపి, అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

**ఉపాధి సిబ్బందికి శిక్షణా తరగతులు..**

పగిడ్యాల, జూపాడు బంగ్లా, నందికొట్కూరు
మండలంలోని ఉపాధి హామీ సిబ్బందికి సోమవారం ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. సాంకేతిక సహాయకులకు, క్షేత్ర సహాయకులకు మొబైల్ జియో ట్యాకింగ్ గురించి శిక్షణ ఇచ్చారు. నందికొట్కూరు కోర్స్ డైరెక్టర్
ఇస్మాయిల్, ఈసి లు గౌస్, రామేశ్వర రెడ్డి, అశోక్, లు ఉపాధి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.



## ప్రజా సంఘాలు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు ఏపీ ట్రాన్స్కో డి ఈ కార్యాలయం ముందు మహా ధర్నాను జయప్రదం చేయాలని

**కర్నూలు జిల్లా ఉదయం న్యూస్**

ఎమ్మిగనూరు ఆగస్టు 4 సోమవారంస్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని అదే విధంగా ప్రజలపై విద్యుత్ ఛార్జీలు అధిక దోపిడిని ఆపాలని పిలుపునివ్వడం జరిగింది కార్మికులు కర్షకులు రైతులు రైతు కూలీలు కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని డి ఈ కార్యాలయం ముందు ధర్నాలు జయప్రదం చేయాలని కోరుచున్నాము 5.8.2025 మంగళవారము 10 గంటలకు విద్యుత్ కార్యాలయాన్ని చేరాలని కోరుచున్నాము

## తిరుపతిలో మీడియా ప్రతినిధులకు క్యూఆర్ కోడ్ తో ప్రెస్ స్టిక్కర్లు అందజేత...

**తిరుపతి ఉదయం న్యూస్**




జిల్లా వ్యాప్తంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అభ్యర్ధన మేరకు, తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు IPS గారి ఆదేశాలపై, క్యూఆర్ కోడ్ కలిగిన ప్రత్యేక ప్రెస్ స్టిక్కర్లు మీడియా ప్రతినిధులకు అందజేయడం జరిగింది. ఈ స్టిక్కర్లను స్కాన్ చేస్తే, పాత్రికేయుల పేరు, వారు పనిచేస్తున్న మీడియా సంస్థ పేరు, డిజిగ్నేషన్, కలెక్టర్ ఇచ్చిన గుర్తింపు (అక్రిడేషన్) నంబర్ వంటి వివరాలు కనిపిస్తాయని అధికారులు తెలిపారు. ఈ ఏర్పాటుతో నకిలీగా ప్రెస్ అంటూ తిరుగుతున్నవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. ప్రెస్ స్టిక్కర్లు పోలీసుల అనుమతి లేకుండా ఎవరైనా తయారు చేస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ, నిజమైన విలేకరుల హక్కులను కాపాడేలా జిల్లా ఎస్పీ చేసిన ఈ చర్య అభినందనీయమన్నారు..




## అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

**కర్నూలు పట్టణం ఉదయం న్యూస్**



క్యాంపు నందు గల మన వృద్ధుల అనాధ శరణాలయం లో ఈరోజు పాణ్యం ఎమ్మెల్యే, మహిళ, శిశు సంక్షేమ వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ ఛైర్ పర్సన్, పాణ్యం శాసనసభ్యులు శ్రీమతి గౌరు చరితమ్మ గారి జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్యం నియోజకవర్గం యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి గారు ఈ కార్యక్రమం లో వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి,ఓర్వకల్లు మండల ఎస్సీ సెల్ నాయకులు యేసోబు మరియు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎం.ఎల్. ఏ.పుట్టినరోజు శుభాకాంక్షలు తెల్పిన మంత్రి.



పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారి పుట్టిన రోజు సందర్భంగా మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గారు మరియు నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ గిత్త జయ సూర్య గారు ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గౌరు చరిత రెడ్డి గారి జన్మదిన వేడుకలు






**పాణ్యం నియోజకవర్గం:-ఉదయం న్యూస్**

పాణ్యం ఎమ్మెల్యే మహిళా,శిశు సంక్షేమ వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ చైర్ పర్సన్ శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారి గారి జన్మదిన వేడుకలు అభిమానులు మరియు కార్యకర్తల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది..రాష్ట భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టీజీ భరత్ గారు మరియు నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ గిత్త జయ సూర్య గారు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారినీ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే గారికి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తరలి వచ్చి కేక్ లు కట్ చేసి, బుక్కులు,పెన్నులు ఇచ్చి మరియు భారీ గజ మాలలతో ఘనంగా గౌరు దంపతులను మరియు యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి గారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ జన్మదిన సందర్భంగా గౌరు చరిత రెడ్డి గారు మాట్లాడుతూ నిడరాంబరంగా పలు చోట్ల నా పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమలు మరియు అన్నదానం కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంకరమైన విషయం అని తెలియజేసారు..నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరు నా కృత్జ్ఞతలు తెలిపారుఅలాగే పలువురు అభిమానులు గౌరు చరిత రెడ్డి గారి చిత్ర పటాలను బహుమతి గా ఇచ్చి వారి అభిమానాన్ని తెలియపరిచారు...ఈ జన్మదిన వేడుకల్లో పోలీసు అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు నాయకులు కార్యకర్తలు పాణ్యం నియోజకవర్గం ఉమ్మడి కూటమి పార్టీ నాయకులు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం




## బిసి 42 శాతం రిజర్వేషన్ కై చలో ఢిల్లీ కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గం నుంచి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

**ఉదయం న్యూస్ వనపర్తి**

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదట కులగణన చేసి అట్టి బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలుపగా కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ బిల్లును ఆమోదించి షెడ్యూల్ 9 లో చేర్చి చట్టబద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ కాలం గడుపుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అధినేత మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కేంద్ర ప్రభుత్వాన్ని కి కనువిప్పు కలిగించి బీసీల చిరకాల ఆకాంక్ష నెరవేర్చాలని చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి మద్దతుగా వనపర్తి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరారు . చలో ఢిల్లీ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరిన బస్సు ను లిరాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్, చిన్నంబాయి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, పెబ్బేరు మండల సీనియర్ నాయకులు సహదేవుడు ముదిరాజ్, మండల అధ్యక్షులు రాముడు యాదవ్, పెబ్బేరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కురుమూర్తి,శ్రీరంగాపూర్ పట్టణ అధ్యక్షులు గోవింద్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, వనపర్తి జిల్లా మీడియా కమ్యూనికేషన్ కన్వీనర్ ఎస్ పురుషోత్తం యాదవ్, పెబ్బేరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్, బహుజన రమేష్, సురేష్, దాకేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో 2.5 కోట్ల మందికి డిజిటల్ హెల్త్ కార్డులు.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ జారీలో వేగం పెంచిన ప్రభుత్వం
ఇప్పటికే 68 లక్షల మంది హెల్త్ రికార్డులు డిజిటలైజేషన్.
పాత రిపోర్టులు డిజిటల్ గా చూసుకునే వెసులుబాటు
36 లక్షల అకౌంట్స్తో హైదరాబాద్ జిల్లా టాప్.

రాష్ట్రంలో డిజిటల్ హెల్త్ కార్డుల జారీ వేగంగా కొనసాగుతున్నది. కేంద్రం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ అభా, ద్వారా ఇప్పటి వరకు రాష్ట్రంలో 2.50 కోట్ల మంది డిజిటల్ హెల్త్ కార్డులు పొందారు. వీరిలో 68 లక్షల మంది తమ హెల్త్ రిపోర్టులను అభాతో అనుసంధానం చేసుకున్నారు. ఒక్క జులై నెలలోనే 2.36 లక్షల మంది తమ హెల్త్ రికార్డులను డిజిటల్గా లింక్ చేసుకోవడం విశేషం.

హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేసి మెరుగైన ఆరోగ్య సేవలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమ్ ను ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద తీసుకొచ్చింది. మెడికల్ కాలేజీలు, అనుబంధ ఆసుపత్రుల్లో ఓపీ, ఐపీ, ఎమర్జెన్సీ పేషెంట్లకు అభా ఐడీ తప్పనిసరి చేయాలని ఆరోగ్య శాఖ అధికారులకు నేషనల్ మెడికల్ కమిషన్ ఎన్ఎంసీ, ఇటీవలే




ఆదేశించింది.

14 అంకెల యూనిక్ ఐడీతో హెల్త్ రికార్డులు.

ఆధార్ నంబర్, డ్రైవింగ్ లైసెన్స్ ద్వారా అభా కార్డును పొందొచ్చు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అభా ఐడీని జనరేట్ చేసి ఇస్తారు. లేదంటే పేషెంట్లే ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అధికారిక వెబ్?సైట్? %ఋఎఎ.స్త్రశీజ.ఱఅ% లోకి వెళ్లి కార్డ్ పొందొచ్చు. అభా కార్డుకు 14 అంకెల యూనిక్నంబర్ కేటాయించబడుతుంది. ఈ నంబర్తో ఆరోగ్య సమస్యలు, ల్యాబ్ రిపోర్టులు, మందుల వివరాలు వంటి మెడికల్ రికార్డులను డిజిటల్గా నమోదు చేయవచ్చు. పేషెంట్ హెల్త్ హిస్టరీ మొత్తం ఈ అభా అకౌంట్ లో నిక్షిప్తమై ఉంటుంది.

ఒకసారి అకౌంట్ ఓపెన్ చేస్తే, పేషెంట్ ఏ ఆసుపత్రికి వెళ్లారు, గతంలో ఎక్కడ చికిత్స తీసుకున్నారు, ఏ మందులు వాడారు, ఏ పరీక్షలు చేయించుకున్నారు వంటి వివరాలు ఈ అకౌంట్ లో నమోదవుతాయి. దీనివల్ల డాక్టర్లు పేషెంట్ సమస్యను త్వరగా అర్థం చేసుకొని చికిత్స అందించడం సులభమవుతుంది.

క్యూలైన్ ఇబ్బందులు లేకుండా,

అభా కార్డ్ ద్వారా పేషెంట్లకు మరో వెలుసుబాటు కూడా ఉంది. అభా అకౌంట్ ఉంటే ఓపీ రిజిస్ట్రేషన్ కోసం క్యూలో నిలబడాల్సిన అవసరం లేదు. అభా యాప్ను మొబైల్లో డౌన్లోడ్ చేసుకొని, ఆసుపత్రిలోని క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే టోకెన్ పొందవచ్చు. ఇంటి నుంచే టోకెన్ జనరేట్ చేసుకునే సౌలభ్యం కూడా ఉంది. గతంలో ఓపీ రిజిస్ట్రేషన్కు గంటల సమయం పట్టేది. కానీ ఇప్పుడు టోకెన్ నంబర్ చెబితే క్షణాల్లో ఓపీ స్లిప్ అందుతుంది. దీనివల్ల రోగులు క్యూలో వేచి ఉండకుండా నేరుగా డాక్టర్ వద్దకు వెళ్లవచ్చు. స్మార్ట్ఫోన్ ఉన్నవారు ఈ యాప్ ద్వారా సేవలు పొందితే సిబ్బందిపై భారం కూడా తగ్గుతుంది.

## సైబర్ వారియర్స్ కు టీషర్ట్స్ అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సైబర్ వారియర్స్ ఇచ్చిన సెల్ఫోన్ కు వచ్చే కాల్స్ ను వెంటనే అటెండ్ చేసి బాధితులకు న్యాయం చేయాలి.సైబర్ భాదితులకు మెరుగైన సేవలను అంధించేదుకు సైబర్ వారియర్స్ కృషి చేయాలి జరుగుతున్న ట్రెండింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి.

సైబర్ నేరం జరిగిందని ఎవరైనా బాధితులు పోలీస్ స్టేషన్ కు వస్తే ఎలాంటి తాత్సారం చేయకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలి.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో నుండి వచ్చిన టీషర్ట్స్ ను సైబర్ వారియర్స్ కు అందజేయడం జరిగింది. మరియు గతంలో ఇచ్చిన సెల్ ఫోన్స్ కు వచ్చే కాల్స్ ను ఫోన్ లిఫ్ట్ చేసి వారికి తగు సలహాలు సూచనలు చేయాలని, బాధితులకు అండగా నిలవాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి కృషి చేయాలని తెలిపారు.ట్రెండింగ్ సైబర్ నేరాలు తక్కువ కాలంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని, పార్ట్ టైం జాబ్స్, ఫెడెక్స్ మరియు ఇతర కొరియర్, తదితర సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటి బారిన పడకుండా ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాల గురించిసైబర్ వారియర్స్ కు వివరించడం జరిగింది.పోలీస్ శాఖ సైబర్ నేరాల నియంత్రణ కోసం సైబర్ నేర బాదితులకు మెరిగైన సేవలు అందించాలని సూచించారు.జిల్లాలో జరిగే సైబర్ నేరాలను ఏక్కడికక్కడే నియంత్రించేందుకు పోలీస్ స్టేషన్ వారీగా వారియర్స్ కృషి చేయాలని సూచించారుసైబర్ కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలు సేకరించి నేరస్థులను గుర్తించటం, నేరగాళ్లకు శిక్ష పడేలా చేయడం, బాధితులకు న్యాయం చేయడం అనేది సైబర్ వారియర్స్ చాలెంజ్ గా తీసుకొవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎసిపి శ్రీనివాస్, జిల్లాలోని సైబర్ వారియర్స్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాయన పల్లె, అక్కింగుండ్ల ప్రభుత్వ భూమి రిజర్వ్ ఫారెస్ట్ కు వద్దు,పేదలకు పంపిణీ చేయండి.

**భూ కబ్జాదారుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూమి పేదలకు ఇవ్వాలి.**

**టిడిపి అధికారంలోకి వచ్చినా కబ్జాదారుల హవ్వనే నేడు నడుస్తోంది.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు ఆర్డిఓ కార్యాలయం ఎదుట సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాశి నాయన మండలం వరికుంట్ల, నాయన పల్లె, ఆకుల నారాయణపల్లె, సావిశెట్టిపల్లె, అక్కింగుండ్ల, ఇటుకలపాడు, కేశనాయన పల్లె కొట్టాలు గ్రామాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద రైతులు 750 మందికి సొంత భూములు లేవని తెలిపారు. ఇప్పటికే 200 మందికి పైగా సాగు చేసుకుంటున్న భూమి నుండి గత ప్రభుత్వం అధికార పలుకుబడి కలిగిన కొద్దిమంది పెద్దలు, పేదలను తరిమేసి ఆక్రమించుకొని అవినీతి అధికారులతో రికార్డులలో ఎక్కించుకున్నారని వారి బాధితులందరూ ఈరోజు ధర్నాలో పాల్గొన్నారు. వీరి ధర్నాకి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ సంపూర్ణ మద్దతు తెలియజెసి మాట్లాడుతూ... గత రెండు వందల సంవత్సరాలుగా గ్రామాల చరిత్ర ఉందని, ఈ గ్రామాల నిరుపేదలు సొంత భూమి లేక, కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని, కరువులు వచ్చినప్పుడు వలసలు పోయి ఆరు నెలలు దూర ప్రాంతాలలో పనులు చేసుకుటూ జీవిస్తున్నారని గుర్తు చేశారు. వీరి గ్రామాల రెవెన్యూ ల్యాండ్ ను ఆయా గ్రామాల్లోని ధనిక ఆధిపత్య వర్గాలకు చెందిన భూ బకాసురులు, పక్క జిల్లాల లోని రాజకీయ పలుకుబడి జరిగిన వాళ్లు, తెలంగాణ రాష్ట్రాల వాళ్లు వచ్చి అధికారుల అవినీతిని ఆసరా చేసుకొని 3,500 ఎకరాల భూముల్లో ఒక్కొక్కరు 50 ఎకరాలు, 100 ఎకరాలు, 200 ఎకరాలు, 300 ఎకరాల వరకు రికార్డు ట్యాంపరింగ్ చేసి ఫామ్ హౌస్లు నిర్మించుకొని, చట్ట విరుద్ధంగా అనుభవించుకుంటున్నారని ఆరోపించారు. అడవి జంతువులను పట్టుకొని డిన్నర్లు చేసుకుంటున్నట్లు పలుమార్లు పత్రికల్లో ప్రధాన శీర్షికలుగా రాసినప్పటికీ ప్రభుత్వ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ భూమిలో కొంత భాగం టిడిపి ప్రభుత్వం రద్దు చేసిందని ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. చేయాల్సింది ఇంకా చాలా ఉందని అది చేసినప్పుడే సంపూర్ణ విశ్వాసం ప్రభుత్వానికి వస్తుందని హితవు పలికారు. స్థానిక భూమిలేని పేద ప్రజలందరికీ పంచుతామని ప్రతిపక్షంలోని నాటి టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసిందని, ప్రజలు నమ్మి టిడిపికి ఓట్లు వేసి, వేపించారని, ఇప్పుడు ఆ భూములను రిజర్వ్ ఫారెస్టు అప్పగిస్తామనడం అన్యాయమని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పేదలకు భూమి ఇస్తామని గతంలో వాగ్దానం చేశారని గుర్తు చేశారు. స్థానిక భూమి లేని నిరుపేదలకే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం రావడానికి పోరాడిన ప్రజలకు మేలు చేయకుండా, స్థానిక అధికారులు కబ్జాదారులకు సహకరిస్తూ దాటవేయటం, టిడిపి పెద్ద నాయకులు చూసి చూడనట్టు తల తిప్పుకోవడం, పౌర ప్రజా సమాజం వ్యతిరేకత గతంలో వైసీపీ ఎదుర్కొన్నట్లే, భవిష్యత్తులో టిడిపి ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. గత 12 సంవత్సరాలుగా నవ్యాంధ్రప్రదేశ్లో ప్రభుత్వ భూములను భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములు భూకబ్జాదారులు, గ్రామీణ ధనిక ఆధిపత్య వర్గాల చేతుల్లోకి పోకముందే పేదలకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ మాట్లాడుతూ... అక్రమంగా అనర్హులైన భూకబ్జాదారులు పేదలు దున్నుకుంటున్న, భూములను లాక్కుంటున్నారని, గత ప్రభుత్వంలో తిరగబడిన దళితులపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని, ప్రభుత్వం మారితే మాకు న్యాయం జరుగుతుంది, మేము దున్నుతున్న భూములు మాకే వస్తాయి అని ఆశపడ్డ దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశలపై నీళ్లు చల్లకుండా వారికి భూములు పంపిణీ చేయాలని, అరికట్టాలని, కబ్జాదారులకు కొమ్ముగాస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని, ప్రభుత్వ భూములు రిజర్వ్ ఫారెస్టు ఇవ్వకూడదని,

అలా ఇస్తే పేదలకు అన్యాయం జరుగుతుందని వారు తెలిపారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య, వ్యవసాయ కార్మిక

సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దాసరి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం కాశీనాయన

మండలం కార్యదర్శి ఎం.పోలయ్య, వరికుంట్ల బాబు, సుబ్బారావు, నాయన పల్లె లక్ష్మయ్య, కే.ఎన్.కొట్టాల కిరణ్, నాయన పల్లె లక్ష్మయ్య, ఆకుల నారాయణ పల్లె పెద్దన్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటరమణ, 200 మంది భూ బాధితులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట మండలంలో కడప జిల్లా ఎస్పీ పర్యటన

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా ఒంటిమిట్ట మండల జెడ్పిటిసి బై ఎలక్షన్ లో బాగంగా కొత్త మాధవరం కు విచ్చేసిన ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ అక్కడ ఉన్న పోలింగ్ భూతులు లను పరివెక్షిన అనంతరం.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెరుకోని విద్యార్థిని విద్యార్థులు గతంలో ఉపాధ్యాయ వృత్తి లో ఉన్న తన పాత జ్ఞాపకాలతో ఉపాధ్యాయులు గా స్టూడెంట్స్ కి సమాజంలో ఎలా మెలగాలి మేలుకవలు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ ముఖ్యంగా విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి సూచన సలహాలు ఇచ్చారు......

## చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలతో ఢిల్లీ బయలుదేరిన ప్రత్యేక రైలు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**







ప్రత్యేక రైలులో కార్యకర్తలతో కలిసి రైలులో ప్రయాణం చేస్తున్న ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఇతర ముఖ్య నేతలు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా రాజకీయ పార్టీలకు అతీతంగా చలో ఢిల్లీ కి పిలుపు.

ఢిల్లీలో రిజర్వేషన్ల సాధన కోసం నేడు, 6, 7 తేదీల్లో తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.

తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి గవర్నర్ కు పంపించడం జరిగింది అక్కడి నుండి రాష్ట్రపతి దగ్గర బిల్లు ఆమోదం కోసం ఉంది.రాష్ట్రపతి వద్ద ఉన్న బీసీ బిల్లును వెంటనే ఆమోదించాలి తెలంగాణలోని బీసీ నేతలు, అన్ని రాజకీయ పార్టీల నేతలు ఢిల్లీ రావాలి.. బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించుకోవాలి.

బీసీ రిజర్వేషన్ల బిల్లు నిర్ణయం చేయాల్సింది ఢిల్లీలో కవిత దీక్ష చేస్తుంది హైదరాబాదు లో

ఢిల్లీకి దీక్ష మార్చి తెలంగాణ సాధన కోసం అందరం ఏ విధంగా పోరాడమో బలహీన వర్గాల రిజర్వేషన్ల సాధన కోసం కూడా తెలంగాణ తరహా ఉద్యమం జరగాలి.అన్ని కుల సంఘాలు ఐక్యం కావాలి

తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల న్యాయ చట్ట అన్ని పరిశీలనలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.మనకు వచ్చే రిజర్వేషన్లు ఎవరు అడ్డుకున్న ఆనాడు తెలంగాణ ఉద్యమానికి చేసి రాష్ట్రాన్ని సాధించుకున్న మాదిరి రిజర్వేషన్లు సాధించుకోవాలి.బిల్లును ఎవరు అడ్డుకున్న శాంతియుతంగా గాంధీ మార్గంలో దానిని వ్యతిరేకించాల్సిందే,మనం 42% రిజర్వేషన్లు సాధించుకోవాల్సిందే ఇది రాజకీయలకు అతీతంగా ప్రతి బీసీ బిడ్డ హక్కు.ప్రతి బీసీ బిడ్డ ఏ పార్టీ అని వద్దు రిజర్వేషన్ల సాధన లో ఉద్యమంలో భాగస్వామ్యం కావాలి.


## ఒంటిమిట్ట మండలంలో కడప జిల్లా ఎస్పీ పర్యటన

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప జిల్లా ఒంటిమిట్ట మండల జెడ్పిటిసి బై ఎలక్షన్ లో బాగంగా కొత్త మాధవరం కు విచ్చేసిన ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ అక్కడ ఉన్న పోలింగ్ భూతులు లను పరివెక్షిన అనంతరం.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెరుకోని విద్యార్థిని విద్యార్థులు గతంలో ఉపాధ్యాయ వృత్తి లో ఉన్న తన పాత జ్ఞాపకాలతో ఉపాధ్యాయులు గా స్టూడెంట్స్ కి సమాజంలో ఎలా మెలగాలి మేలుకవలు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ముఖ్యంగా విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి సూచన సలహాలు ఇచ్చారు......

## ప్రజావాణి ఫిర్యాదులను ఇప్పటికప్పుడు పరిష్కరించండి-

**వనపర్తి జిల్లా న్యూస్...**



జిల్లా అధికారులను ఆదేశించిన వనపర్తి జిల్లా అదునపు( రెవిన్యూ) కలెక్టర్ ఎన్ కిమ్య నాయక్...ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యంచేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని( నేడే సోమవారం) వనపర్తి జిల్లా అదునపు రెవెన్యూ కలెక్టర్ ఎన్ కీమ్య నాయక్ ఆదేశించారు.....కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన వనపర్తి జిల్లాఅదునపు (రెవెన్య కలెక్టర్ ఎన్ కీమ్యనాయక్ ప్రసంగిస్తూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదు దారులకు తగినసమాచారం అందించాలని సూచించారు. హైదరాబాద్ భాగ్యనగరం ప్రజా భవన్ నుండి వచ్చే ప్రజావాణి ఫిర్యాదులను మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు (ప్రతి సోమవారం) జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. నేడే మొత్తం ప్రజావాణి ఫిర్యాదులు 53 చిత్రంలో వనపర్తి జిల్లా అదునపు (రెవెన్యూ) కలెక్టర్ ఎన్ కీమ్య నాయక్. వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ ఇన్చార్జ్ లోకల్ బాడీస్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్.

## రాజనగరం బోనాల పండుగ సందర్భంగా హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు స్థలం పరిశీలన

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి మున్సిపాలిటీ 12 వ వార్డు రాజనగరం లో రానున్న బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని రాజనగరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పోచమ్మ గుడి దగ్గర లైట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి ని కోరగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో హైమాస్ట్ లైటును సాంక్షన్ చేయడం జరిగింది. పోచమ్మ బోనాల పండుగ రోజు వరకు లైట్ ఏర్పాటు త్వరగా చేపట్టాలని వారు ఆదేశించారు. హైమాస్ట్ లైటు వెలుతురు పోచమ్మ గుడి వైపు, పెద్దమ్మ గుడి వైపు, చెరువుకు వెళ్లే దారి వైపు లైట్ వెలుతురు పడే విధంగా స్థలం పరిశీలించడం జరిగింది.హైమాస్ట్ లైటుకు సహకరించిన ఎమ్మెల్యే మేఘరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాజనగరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గొడుగు రామకృష్ణ,మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త గొల్ల శ్రీనివాసులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, దేశెట్టి ఉప్పరి రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సారగండ్ల మన్యం, రాజనగరం మాలల సంఘం అధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేష్,చంద్రయ్య, బొయ్య మున్నయ్య, కృష్ణయ్య, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఝూర?ండ్ మాజీ ముఖ్యమంత్రి కన్నుమూత.!

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



ఝూర?ండ్ మాజీ ముఖ్య మంత్రి, జార?ండ్ ముక్తి మోర్చా వ్యవస్థాపకులు శిబూ సోరెన్ సోమవారం కన్నుమూశారు. ఢిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు ధ్రువీకరించారు. జూన్ చివరి వారంలో కిడ్నీ సంబంధిత సమస్యతో శిబు సోరెన్ ఆసుపత్రిలో చేరారు. గురూజీ అని ముద్దుగా పిలువబడే సోరెన్.. ప్రత్యేక ఝూర?ండ్ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. గిరిజన, అణగారిని వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ప్రస్తుత ఝూర?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఆయన కుమారుడు. తన తండ్రి మరణాన్ని ధృవీకరిస్తూ హేమంత్ సోరెన్ ట్వీట్ చేశారు.ప్రియమైన దిశోం గురూజీ మనల్ని విడిచిపెట్టారు.నేను ప్రతిదీ కోల్పోయాను, అని ఆయన పేర్కొన్నారు. కొద్దిరోజుల క్రితం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆస్పత్రికి వెళ్లి శిబు సోరెన్ ఆరోగ్యం గురించి ఆరా తీశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు .

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు చలో ఢిల్లీ.!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



స్వాతంత్రం వచ్చి 76 గడుస్తున్నా బీసీలకు చట్ట సభలలో స్థానిక సంస్థలలో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించకపోవడంతో, బీసీలు పూర్తిగా అన్యాయానికి గురవుతున్నారని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేడు, మరియు 6,7, తేదీలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్దా జరిగే ధర్నాకు, పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల బీసీ సంఘాల నాయకులు తరలి రావాలని వడ్డేపల్లి హనుమంతు కోరారు. ఎన్నికల సమయంలో, కామారెడ్డి లో జరిగిన సమావేశంలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, కల్పించేందుకు క్యాబినెట్ లో తీర్మానం చేసి, ఆర్డినెన్స్ గవర్నర్ కు పంపించినప్పటికీ, బిజెపి ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తుందని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

అందుకు బిజెపి ప్రభుత్వాన్ని, ఎండగట్టి రిజర్వేషన్లు సాధించుకుందామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నేడు, మరియు 6,7, తల పెట్టిన ధర్నాను విజయవంతం చేసేందుకు బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు విజ్ఞప్తి చేశారు.

## నూతనంగా నిర్మించిన మినిస్టర్ క్యాప్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



అనంతరం క్యాంప్ కార్యాలయంలో కుటుంబ సభ్యుల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.

కరీంనగర్ జిల్లాలో అభివృద్ధికి అందుబాటులో ఉండడానికి క్యాంప్ కార్యాలయం ప్రారంభించడం జరిగింది

అన్ని రకాల అర్జీలు,విజ్ఞాపన పత్రాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి,ఆస్పత్రికి సంబంధించిన సహాయాలు,విద్యార్థులు,మహిళలు,ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంటుంది.

ప్రజాపాలన ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ శాసనసభలు చేసిన చట్టాన్ని గవర్నర్ నుండి రాష్ట్రపతి దగ్గరికి వెళ్లిన బిల్లు ఆమోదంపై కాంగ్రెస్ బీసీ నేతలు, అన్ని రాజకీయ పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి రావడానికి ఢిల్లీ వెళ్తున్నాం.

బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించుకుంటాం

తెలంగాణ ఉద్యమంలో పార్టీలకతీతంగా చేసిగా ఎలా ఉద్యమం చేశామో.. ఇప్పుడు కూడా ప్రభుత్వం తీసుకున్న గొప్ప చారిత్రాత్మక నిర్ణయాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి.

నేడు,6,7 తేదీల్లో ఢిల్లీలో జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలి.

కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి మంత్రులు బీసీ ప్రజా ప్రతినిధులు సానుకూలంగా కార్యాచరణ తీసుకొని ప్రభుత్వ ప్రతిపాదనను అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా.

## విద్యార్థుల హక్కులను హరించేటువంటి జీవోను తక్షణమే రద్దు చేయాలి

కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)




పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం.. తక్షణమే ప్రభుత్వ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డి.ఎస్.ఎఫ్ డిమాండ్ ఆలూరు నియోజకవర్గంలో అనంతరం అంబేద్కర్ సర్కిల్ దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది

జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ వినోద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరికలి విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు మరియు ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ఇప్పటికైనా ఇచ్చినటువంటి ప్రభుత్వ ఉత్తర్వులను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులంతా సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు దిగే పరిస్థితి ఉంటుందని మరొక్కసారి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తా ఉన్నాము.. ఈ కార్యక్రమంలో %ఋాఖీ% నాయకులు హరి విక్రమ్ కిరణ్ రవితేజ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటు పడతా

పిడుగురాళ్ళ, ఉదయం న్యూస్, ఆగస్టు 4 :



పల్నాడు ప్రాంతంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటు పడతానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైద్యుల విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి, పిడుగురాళ్లలోని పల్నాడు హాస్పిటల్ అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. స్థానిక పల్నాడు ఒయాసిస్ లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతలపూడి అశోక్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు వృత్తి రీత్యా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటారని, వారికి వైద్య పరంగానే కాకుండా, వారి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. పార్టీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ ఏ బాధ్యతలు అప్పగించినా తాను స్వీకరిస్తానని వెల్లడించారు. తాము నెలకొల్పిన చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు.

## బద్వేలు ఆర్యవైశ్య వర్తక సంఘం ప్రెసిడెంట్ గా కొండపల్లి చిన్న సుబ్బారావు 84 ఓట్ల మెజార్టీతో విజయం

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేలు ఆర్య వైశ్య వర్థక సంఘాం అధ్యక్షులుగా కొండపల్లి చిన్న సుబ్బారావు

ఎన్నికయ్యారు ఆదివారం స్థానిక అమ్మవారి శాలలో ఎన్నికలు జరిగాయి చిన్న సుబ్బారావు 84 ఓట్ల మెజార్టీతో విజయంసాధించారు అధ్యక్ష స్థానానికి కొండపల్లి చిన్న సుబ్బారావు కె వి సుబ్బారావు పోటీపడ్డారు

ఈ ఎన్నికలు హెూర హెూరి గా జరిగాయి చివరికి కొడపల్లి చిన్న సుబ్బారావు విజయంసాధించారు

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు .

రాయచోటి, ఆగస్టు 04: (ఉదయం ప్రతినిధి)



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు.

రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులువీరబల్లి మండలానికి చెందిన ఆంజనేయులు తనకు తనకు 65 సంవత్సరాలని ఎటువంటి స్థిర చరాస్తులు లేవని తనకు వృద్ధాప్య పింఛను ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు.రైల్వే కోడూరు మండలానికి చెందిన కళ్యాణి తమ హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ లో పక్క ఇంటివారిని కూడా చేర్చారని వారిని తొలగించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు.రాయచోటి మండలానికి చెందిన చంద్ర మరియు అరుణలు తమకు సొంత ఇల్లు లేదని ప్రభుత్వం నుండి ఇంతవరకు అందలేదని తమది నిరుపేద కుటుంబమని ప్రభుత్వం నుండి స్థలాన్ని కేటాయింపు చేసి ఇంటిని కట్టుకునేలా చూడగలరని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఎస్టి కాంపోనెంటును వినియోగించుకొని గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన జిల్లాస్థాయి షెడ్యూల్డ్ ట్రైబ్ కాంపోనెంట్ (ఎస్టీ సబ్ ప్లాన్) కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్టి సంక్షేమ శాఖ అధికారి తేజస్విని, అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఎస్టి కాంపోనెంట్ లో హౌసింగ్ పంచాయతీరాజ్ తదితర శాఖలకు కేటాయించిన బడ్జెట్ పై జిల్లా కలెక్టర్కు మరియు కమిటీ సభ్యులకు వివిధ అంశాలను వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్రస్థాయి బడ్జెట్లో 5.53% ఎస్టి కాంపోనెంట్ కింద కేటాయించిందని అన్నమయ్య జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ఇదే శాతంలో కేటాయించబడిందన్నారు. ఎస్టి కాంపోనెంటులో వివిధ శాఖలకు కేటాయించిన బడ్జెట్ను వినియోగించుకొని గిరిజనుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జర్మనీలో నర్సుల ఉద్యోగ అవకాశాలు పోస్టర్ ను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు.ఎస్సీ, ఎస్టీ మహిళా నర్సింగ్ అభ్యర్థుల కోసం జర్మనీలో ఉద్యోగ అవకాశం కోసం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ, ఉద్యోగకల్పన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా అధికారి దాసరి నాగార్జున తెలి పారు. నాగార్జున మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన మహిళా నర్సింగ్ గ్రాడ్యుయేట్లకు ఉచిత శిక్షణ, జర్మనీలో ఉద్యోగ అవ కాశం కల్పించేలా కార్యక్రమాన్ని ప్రారంభిసున్నామని అన్నారు.శిక్షణా కార్యక్రమాన్ని తిరుపతి, గుంటూరు, విశాఖపట్నం కేంద్రాల్లో నిర్వహిస్తు న్నామని తెలిపారు. 35యేళ్లలోపు వయస్సు ఉండి, జీఎన్ఎం మూడు సంవత్సరాలు, బీఎస్సీ రెండేళ్లు చదివి అనుభవం కల్గిన మహిళా అభ్య ర్థులు మాత్రమే అర్హులు అన్నారు. 8 నెలల నుంచి 10 నెలలు శిక్షణా కాలం ఉంటుందని, ఆ సమయంలో ఉచిత భోజనం మరియు వసతి కల్పిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఆసక్తి గల వారు కింద తెలుపబడిన లింక్ నందు రిజిస్టర్ చేసుకోవలసినది గా తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.దాసరి నాగార్జున, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, అన్నమయ్య జిల్లా. సంప్రదించాలని వివరించారు.ప్రజలను వినతులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్




## క్రీడలు మానసిక ఆనందాన్నిస్తాయి జిల్లా ఎస్పీ

ఉదయం న్యూస్, ఆగస్టు 02 :

చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి జూనియర్ బాలబాలికలకు ఓపెన్ చెస్ ఛాంపియన్షిప్ వనపర్తి పట్టణంలోని స్పోర్ట్స్ కార్యాలయంలో 4 రోజులుగా నిర్వహిస్తున్న చదరంగం పోటీలలో భాగంగా ఆదివారం రోజు పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని వికాసాన్ని కలిగిస్తాయని చదరంగం(చెస్)లాంటి ఆట ఆలోచనా శక్తిని పెంచడమేగాక మెదడుకు పదును పెడుతుందని అన్నారు. అనాదిగా భారతీయుల క్రీడల్లో చెస్ కు ప్రత్యేకమైన స్థానముందని ఆ వారసత్వపు నైపుణ్యం ఇప్పటికీ మనలో కొనసాగుతుందని ఎస్పీ వివరించారు.

ఈ చెస్ ఆటపై పిల్లలకు చిన్నప్పటి నుంచే ఆసక్తిని పెంచాలని నిర్వాహకులకు ఆయన సూచించారు.ఈ రోజు జరిగిన ఈ పోటీలో 180మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని ఎస్పీ గారు పేర్కొన్నారు.ఈ ఒక్క రోజు మాత్రమే జరిగిన ఆటలో ఆరు రౌండ్లలో ఎనిమిది మందిని విజేతలుగా ఎంపిక చేసి నగదు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, లోకనాథ్ రెడ్డి నిర్వాహకులు, యాదగిరి, టి.పి. కృష్ణయ్య, గణేష్ కుమార్,నరసింహ, వేణుగోపాల్, విద్యార్థిని విద్యార్థినిలు చదరంగం క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే: కోట్ల



బేతంచర్ల, ఉదయం న్యూస్:

బేతంచర్ల పట్టణంలోని బనగానపల్లె రహదారిలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు అనారోగ్యం కారణంగా ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. బెడ్ సీట్లు తక్కువగా ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకుని రావడంతో వెంటనే వాటిని అందజేస్తామని, అదేవిధంగా దాతల సహకారంతో విద్యార్థులకు సంబంధించిన సెల్ఫీలను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు అందిస్తున్న మెనూ భోజనం నాణ్యతను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బేతంచర్ల సిహెచ్సి ఆసుపత్రి ఇంచార్జ్ సాగరిక, ఎంపీడీవో ఫజల్ రహమాన్, మండల తాసిల్దార్ నాగమణి, ఎంఈఓ సోమశేఖర్, ఏఎన్ఎంలో, టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.

## లెనిన్ నగర్ లో తల్లిపాల వారోత్సవాలు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 02 :




తల్లిపాల వారోత్సవాల భాగంగా పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని లెనిన్ నగర అంగన్వాడీ సెంటర్ లో సోమవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యత గురించి సంబంధిత సూపర్వైజర్ మణి తన ఏరియాలోని గర్భిణీ లకు, బాలింతలకు, కాబోయే తల్లులకు తల్లిపాల గురించి వివరించారు. తీసుకోవాల్సిన ఆరోగ్యం గురించి కూడా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మావతి, మారుతీనగర్ టీచర్ శ్రీదేవి, గాంధీనగరం టీచర్ఎస్ ఏ. ఆనంద కుమారిఎస్ కె. ఖుదా జోష్ బీ, అంగన్వాడీ టీచర్ సరళ కుమారి, ఇంకా పలువురు అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకే అంకితమైన కామ్రేడ్ షడ్రక్, గారి ఆశయాలు సాధిస్తాం: సిపిఎం

ఆత్మకూరు: ఉదయం న్యూస్, ఆగస్టు 02 :

పట్టణంలోని డాక్టర్ ఏ ధనుంజయ మీటింగ్ హాల్ నందు కామ్రేడ్ షడ్రక్, 5 వ ర్ధంతి సభ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా కామ్రేడ్ షడ్రక్,

చిత్ర పటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం, మండల కార్యదర్శి పి సుధాకర్, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ లు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఎం పార్టీ ఉద్యమంలో కామ్రేడ్ షడ్రక్, సేవలు పార్టీ అభివృద్ధికి వారు చేసిన కృషి చాలా గొప్పది అని వారు అన్నారు. ప్రజల కోసం ఎటువంటి త్యాగానికైనా త్యాగం చేయడానికి అయినా ముందు ఉండే వ్యక్తి కామ్రేడ్ షడ్రక్ అని వారన్నారు. కామ్రేడ్ షడ్రక్ కర్నూలు జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శిగా ఉన్నప్పుడు అనేక భూ పోరాటాలలో పాల్గొని ప్రజల కోసం కేసుల సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన వ్యక్తి, దళితుల యొక్క సమస్యల పైన కర్నూలు జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహించి దళితుల యొక్క సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయిన కమ్యూనిస్టు మహానుభావుడు కామ్రేడ్ షడ్రక్ అని అన్నారు. కర్నూలు పేపర్ మిల్లులో ఉద్యోగం చేసుకుంటూ కార్మికుల యొక్క సమస్యల మీద పోరాటం నిర్వహిస్తుంటే అప్పుడు ఉన్న పేపర్ మిల్లు యజమానులు అతని ఉద్యోగంలో నుంచి తీసివేసిన భయపడకుండా వాళ్లతో లాలూచీ లేకుండా కార్మికుల యొక్క సమస్యల మీద పోరాటం చేసిన వ్యక్తి కామ్రేడ్ షడ్రక్, అటువంటి వ్యక్తి 2020 కరోనాతో జయించలేక మరణం పొందారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పార్టీ పోరాటాలు నిర్వహించడంలో గాని పార్టీని ప్రజల్లోకి తీసుకొని పోవడంలో గాని ఎటువంటి రాజీ పడకుండా దళితుల సమస్యల మీద, కార్మికుల సమస్యల మీద, మైనార్టీల సమస్యల మీద పోరాటం చేసిన మహానుభావుడు అని వారు అన్నారు. నంద్యాల పార్టీ అభివృద్ధి కావడానికి ఆయన పార్టీ జిల్లా కార్యదర్శి ఉన్నప్పుడు పార్టీ అభివృద్ధి కోసం అనేక సలహాలు సూచనలు ఇచ్చి ముందుకు నడిపించిన వ్యక్తి కామ్రేడ్స్ షడ్రక్, కాబట్టి వారి ఆశయాలు ముందుకు పోవాలంటే ప్రధానంగా యువకులు పార్టీలోకి రావాలని వారు కోరారు. కావున వారి జీవితాలు నేటితరం ఉద్యమాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ వర్ధంతి సభ కార్యక్రమంలోప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు డాల్ వెంకటేశ్వర్లు, అమరవీరుల పాటలు పాడి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు డి రామ్ నాయక్,ఏ. సురేంద్ర, జి నాగేశ్వరరావు, వీరన్న,,మా భాష, మహమ్మద్, శ్రీనివాసులు, ఆశీర్వాదం, నూర్, మల్లేష్, నాగేశ్వరరావు, శివన్న, హీదాయాతుల్ల,,తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ అశోక్ గజపతి రాజును సత్కరించిన టిడిపి ఎంపీలు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్

విజయవాడ -: ఉదయం న్యూస్



ఢిల్లీ : ఢిల్లీ పర్యటనలో వున్న గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు సోమవారం పార్లమెంట్ లోని టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయంకు విచ్చేశారు. ఈసందర్భంగా టిడిపి ఎంపీలు గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు కు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. గోవా గవర్నర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన గవర్నర్ అశోక్ గజపతి రాజుకు ఎంపీ కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విమానాయన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, ఎంపీలు లావు శ్రీ కృష్ణ దేవరాయులు, హరీష్ మాధూర్, ఎం. శ్రీ భరత్, కలిశెట్టి అప్పలనాయుడు, దగ్గుమళ్ల ప్రసాదరావు, రాజ్యసభ ఎంపీ బీద మస్తాన్ రావు పాల్గొన్నారు.

# గడ్కరీ ఇంటికి బాంబు బెదిరింపు

గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న పోలీసులు.?

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**




నాగ్‌పూర్‌లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నివాసానికి బాంబు బెదిరింపు,ఫోన్ కాల్‌తో పోలీసులు అప్రమత్తం.బాంబ్ స్క్వాడ్ తనిఖీలు నకిలీ కాల్‌గా నిర్ధారణ..కాల్ చేసింది మద్యం షాపులో పనిచేసే వ్యక్తిగా గుర్తింపు.కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నివాసానికి బాంబు బెదిరింపు రావడం మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో తీవ్ర కలకలం సృష్టించింది. ఆదివారం ఓ ఆగంతకుడు ఫోన్ చేసి, గడ్కరీ ఇంట్లో బాంబు పెట్టినట్టు బెదిరించాడు. ఈ సమాచారంతో నగర పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే ఉన్నతాధికారులు అప్రమత్తమై, ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

హుటాహుటిన గడ్కరీ నివాసానికి చేరుకున్న పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఇంటి ఆవరణతో పాటు లోపల కూడా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ప్రతి అంగుళాన్ని జల్లెడ పట్టినా ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాలేదు. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇది కేవలం ఓ ఆకతాయి చేసిన నకిలీ కాల్ అని నిర్ధారణకు వచ్చారు.

మరోవైపు, ఈ బెదిరింపు కాల్‌ను పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఫోన్ నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన క్రైమ్ బ్రాంచ్ బృందాలు కొద్ది వ్యవధిలోనే నిందితుడి ఆచూకీని కనుగొన్నాయి. నాగ్‌పూర్‌లోని తులసి బాగ్ రోడ్డులో ఉన్న ఓ మద్యం దుకాణంలో పనిచేస్తున్న ఉమేష్ విష్ణు రౌత్‌గా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడు ఎందుకు ఈ బెదిరింపు కాల్ చేశాడనే దానిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# దేవరకద్ర నియోజకవర్గం : పేదల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన.

**ఉదయం న్యూస్ వనపర్తి**



చిన్న చింతకుంట మండల కేంద్రంలోని %మీ% గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో చిన్న చింతకుంట మండలంకు చెందిన వివిధ గ్రామాల రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిన, చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ, ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నామన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనస్, సన్న బియ్యం ఇస్తున్నామని పేర్కొన్నారు.పదేళ్లుగా అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్న చింతకుంట మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయలేదని, ఒక్క రేషన్ కార్డ్, ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, చిన్న చింతకుంట లో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశామని అన్నారు.ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్ధంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు.పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేశామని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో కొత్తగా 5 లక్షల ,60,000 వేల కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేసారు.పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు.నిరంతరం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి మీరందరూ అండగా ఉండాలని కోరారు. తదనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.

# సచివాలయ సందర్శకులకు క్యూ ఆర్ కోడ్.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం**




హైదరాబాద్‌లోని సచివాలయ సందర్శకులకు ఇకపై విజిటర్ ఈ-పాస్ మేనేజ్‌మెంట్ సిస్టం ను అమల్లోకి తీసుకురానున్నారు. దీనికోసం క్యూఆర్, కోడ్ ఉన్న విజిటర్ పాస్‌ను రూపొందించారు.

ఈ పాస్‌లో దరఖాస్తుదారు పూర్తి వివరాలు నమోదవుతాయి. వారు సచివాలయానికి వచ్చిన సమయం నుంచి వెళ్లే వరకు అన్ని వివరాలను నమోదు చేస్తారు.

ఈ-పాస్‌లతో మంత్రులు, పేషీకి ఇచ్చిన దరఖాస్తుల్లో ఎంత శాతం పరిష్కారం అవుతున్నాయో కూడా పర్యవేక్షించవచ్చని సమాచారం. ఈ నూతన వ్యవస్థ భద్రతతో పాటు పారదర్శకతకు దోహదపడుతుంది.

# విద్యార్థుల హక్కులను కాలరాసే ఉత్తర్వులను రద్దు చేయాలి.... ఎస్ఎఫ్ఐ

**పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన ప్రభుత్వ ఉత్తర్వులను దగ్ధం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు.**

**ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరిక**

**సోమప్ప సర్కిల్ వద్ద నిరసన వ్యక్తం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు.ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు మరియు ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ నందు ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు రాము అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించి, ఉత్తర్వుల కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు రాము మాట్లాడుతూ, “విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, విద్యార్థులహక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలన్నీ కూటమి ప్రభుత్వ నాయకులవేనని శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం ఈ పాఠశాలల ఫీజుల దోపిడీని పుస్తకాలను అధిక ధరలు అమ్మకోవడానికీ, విద్యను వ్యాపారం చేసుకోవడానికి వారి మేలుకోసమే ఉత్తర్వులని జారీ చేయడం జరిగింది అన్నారు..విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు మరియు బాధ్యతలను

విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు.ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. “విద్యార్థి సంఘాలను అణచివేయడమే లక్ష్యంగా ఉన్న ఈ ఉత్తర్వులు ఆమోదయోగ్యమయ్యే ప్రకారం లేవని. అన్ని ప్రజాస్వామ్యవాద శక్తులు ఈ దుర్నీతికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్, వినోద్, వెంకీ, అభిరామ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# ఎపి లిక్కర్ స్కాంలో తిరుగులేని సాక్ష్యాలు సాధించిన దర్యాప్తు అధికారులు.?



**అమరావతి, ఉదయం న్యూస్**

మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి పిఎ వెంకటేష్ నాయుడు డబ్బులు లెక్కిస్తున్న దృశ్యం.తీగ లాగి మొన్న హైదరాబాద్ లో ఫాం హౌస్ లో ఉన్న నోట్ల కట్టలు గుట్టలు బయట పెట్టిన అధికారులునేడు ఏకంగా నిందితులు డబ్బుల డంప్ తో ఉన్న వీడియోలు సేకరించిన సిట్,దేశంలో సంచలనం సృష్టించే స్థాయి వీడియోలు బయటకు తెచ్చిన సిట్ బృందం.నిందితుల సెల్ ఫోన్లలో డిలీట్ చేసిన వీడియోలను టెక్నాలజీ ఉపయోగించి బయటకు తీసిన అధికారులు.ఎప్పుడో డిలీట్ చేసిన ఎన్క్రిప్టెడ్ వీడియోలను సైతం మళ్లీ రికవర్ చేసిన దర్యాప్తు అధికారులు.సాంకేతికంగా తిరుగులేని ఆధారాలతో లిక్కర్ స్కాం కుండ బద్దలు కొట్టిన సిట్ టీం, తాజా విజువల్స్ తో ఇక పూర్తి స్థాయిలో నోరెత్తలేని స్థితిలో వైసీపీ, జగన్ అండ్ టీం వైసీపీ నేతలకు మరింత బిగుసుకున్న లిక్కర్ స్కాం ఉచ్చు.

# ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవచ్చు జిల్లా ఎస్పీ.

**ఉదయం న్యూస్ వనపర్తి**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 14 మంది పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ.సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ. రావుల గిరిధర్ ఐపీఎస్., ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్పైలకు మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 14 ఫిర్యాదులు 11, భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు1,భార్యభర్తల ఫిర్యాదులు 03, పరస్పర గొడవకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవచ్చు జిల్లా ఎస్పీ.

**ఉదయం న్యూస్ వనపర్తి**



రావుల గిరిధర్ ఐపీఎస్.,ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 14 మంది పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ.సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ. రావుల గిరిధర్ ఐపీఎస్., ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్పైలకు మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 14 ఫిర్యాదులు 11, భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు1,భార్యభర్తల ఫిర్యాదులు03, పరస్పర గొడవకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# ఆర్టీసీ ఆన్ కాల్ డ్రైవర్స్ సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి: ఏఐటీయూసీ

ఆర్టీసీ డిపో కార్యదర్శి శ్రీనివాసులు పిలుపునిచ్చారు




**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఆన్ కాల్ డ్రైవర్స్ గా పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై పోరాటాలకి సిద్ధంగా ఉండాలని లిఆర్టీసీ డిపో కార్యదర్శి శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

అనంతరం ఆదివారం రోజున స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో ఆర్టీసీ ఆన్ కాల్ డ్రైవర్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఎఐటియుసి తాలూకా అధ్యక్షుడు వీరేష్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా డిపో కార్యదర్శి శ్రీనివాసులు,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ నాయకులు ఎర్ర స్వామి మాట్లాడుతూ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఆన్ కాల్ డ్రైవర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఏళ్ల తరబడి పని చేస్తున్న వీరికి కనీసం గుర్తింపు కార్డు లేకపోవడం మరియు ఆర్టీసీ అధికారుల వేధింపులకు గురికావడం జరుగుతుందని వారు తెలిపారు. అంతేకాకుండా వీరు విధుల్లో ఉన్న సందర్భంలో ఏవైనా ప్రమాదాలు జరిగినా ఆర్టీసీ అధికారులు ఏం మాత్రం స్పందించారని పైగా వీరనే బలి చేయడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీలో రెగ్యులర్ డ్రైవర్స్ తో పాటు

అన్ కాల్ డ్రైవర్స్ సమాన పనిచేయడం జరుగుతుందని వారు గుర్తు చేశారు.కాబట్టి పొట్ట కూడు కోసం పనిచేస్తున్న అన్ కాల్ డ్రైవర్స్ న్యాయమైన సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని వారు తెలిపారు.

ఈ సమావేశంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మగురుడు, సహాయ కార్యదర్శి జి రంగన్న పాల్గొన్నారు.

అనంతరం అన్ కాల్ డ్రైవర్స్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

గౌరవ అధ్యక్షులుగా: జీ రంగన్నగౌరవ సలహాదారులు: ఎర్రి స్వామిఅధ్యక్షులు: జి సోమేష్‌కార్యదర్శి : జి కిషోర్‌కోశాధికారి: యు నవీన్ కుమార్ఉపాధ్యక్షులు: వలిసలహాదారుడు: ఎంసీఎన్ రావు,

కమిటీ సభ్యులు:నాగరాజు,ఏవీ రెడ్డి,జే భాష ,రమేష్,కేహెచ్ రెడ్డి,శివకృష్ణ,ఈఎన్ గౌడ్,ఓబీ రెడ్డి,ఎస్ఎస్ వలి,శ్రీహరి,సైఫుల,లోకేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# 15 ఆగస్టు నుంచి మహిళా శక్తీ .. ఆర్. టీ. సి. బస్సులలో అమలుకు సిద్ధం అవుతున్న ఆర్ టీ సి సిబ్బంది.

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో మహిళా శక్తి యోజన ఆడవారికి టికెట్లు ఎలా ఇష్యూ చేయాలి అన్న విషయమై స్థానిక డిపో మేనేజర్ సి. మద్దిలేటి నాయుడు సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చారు.

స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి గారు కొత్త బస్సుల ను ఓపెనింగ్ చేయుటకు సుమారు ఏపీఎస్ఆర్టీసీ ఎమ్మిగనూరు బస్టాండ్కు నాలుగు సార్లు రావడం జరిగింది. వచ్చిన ప్రతిసారి మహిళలకు ఉచిత బస్సులను త్వరలోనే ప్రారంభిస్తామంటూ చెప్పడం జరిగింది. ఈ విషయమై జయ నాగేశ్వర్ రెడ్డి గారు సీఎం చంద్రబాబు నాయుడు గారిని, రవాణా శాఖ మాత్యుల వారిని పదేపదే గుర్తు చేసి ఎట్టకేలకు పంద్రాగస్టు రోజు మహిళలకు ఉచిత బస్సు ప్రారంభాన్ని చేయడానికి సిద్ధం చేశారు. ఈ సందర్భంగా స్థానిక డిపో మేనేజర్ గారికి ఆయన ఇచ్చిన ఇన్స్ట్రక్షన్ ప్రకారం డిఎం గారు డ్రైవర్ కండక్టర్లకు ఏ విధంగా ఈ పోస్ట్ మిషన్ ను ఆపరేట్ చేయాలో స్వయంగా సిస్టం సూపర్వైజర్ గారిని మరియు నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, ఈ యు కార్యదర్శి ఎం ఎస్ వసూలు మరియు డ్రైవర్ సామేలు, కండక్టర్ బజారప్ప లతో ఎలా ఆపరేట్ చేసి టికెట్స్ను ఇవ్వాలో నేర్పించారు.

ఈ కార్యక్రమం ఆగస్టు 4,5,6 తేదీలలో జరుగుతుందని తదుపరి ప్రభుత్వం నుంచి ఏ విధమైన ఇన్స్ట్రక్షన్స్ వస్తే అలా నడుచుకోవాలని మహిళలకు ఇబ్బంది కలగకుండా బస్సుల సంఖ్యను కూడా పెంచుతున్నామని ఈ సందర్భంగా డిపో మేనేజర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి గారు బస్టాండ్ డెవలప్మెంట్ చేయటం గాని, మన డిపోకు కొత్త బస్సులు రావడానికి కానీ అదే కాకుండా మరికొన్ని పల్లె వెలుగు బస్సులు తెప్పించుటకు గాని ఆయన కృషి చేశారని ఆయన దీని సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని డిపో మేనేజర్ పత్రిక ముఖ్యంగా తెలియజేశారు.

# ఈశ్వర రెడ్డి ,షడ్రక్ గార్లకు పోరాటాలే ఘన నివాళులు... సిపిఎం

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఆగష్టు 04**



పార్టీ కోసం సర్వస్వం త్యాగం చేసి ప్రాణాలను సైతం తృణప్రాయంగా ప్రజాసేయసు కోసం అర్పించిన అమరులకు అణగారిన వర్గాల, బడుగు బలహీన వర్గాల తరపున పోరాటాలు నిర్వహించినప్పుడే వారికి ఘన నివాళులర్పించినట్లు అవుతుందని సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్ పేర్కొన్నారు.... సోమవారం నాడు స్థానిక సిఐటియు కార్యాలయం ముందు డివైఎఫ్ఐ మండల నాయకుడు పెదరాయుడు అధ్యక్షతన పత్తికొండ మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి 46 వర్ధంతి మరియు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర వహించిన మాజీ జిల్లా కార్యదర్శి టీ షడ్రక్ ఐదో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ భూమి, బుక్తి ,వెట్టిచాకరీ విముక్తి కోసం అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటాలు నిర్వహించి అమరులైన కామ్రేడ్ ఈశ్వర్ రెడ్డి, షడ్రగ్ గారు ధన్యుజీవులని వారికి ప్రజా పోరాటాల ద్వారానే నివాళులర్పించాలని కార్యకర్తలకు సూచించారు , నేటి ప్రభుత్వాలు ధన, మత, కులం, ప్రాంతం పేరుతో ప్రజలను వేరు చేసి పాలిస్తున్నాయని ప్రజా ఐక్యతను దెబ్బతీసే రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యపరిచే ఉద్యమాలకు సిపిఎం మరియు ప్రజాసంగాల కార్యకర్తల సిద్ధం కావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బలరాముడు రంగన్న మహేష్ రాము రాముడు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు



# ఓజాస్ గంభీర వచ్చేశాడు!

పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఓజీ' చిత్రం దసరాకు విడుదల కానుంది. ఈ సినిమాలోని 'ఫైర్ స్టార్మ్' అనే మొదటి పాటను చిత్ర బృందం విడుదల చేసింది. థమన్ సంగీతం అందించిన ఈ పాటలో శింబు పాడగా, తెలుగు, ఇంగ్లీష్, జపనీస్ భాషల కలయికతో లిరిక్స్ ఉన్నాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 25న విడుదల కానుంది.

పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'ఓజీ' సుజీత్ దర్శకత్వంలో ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతోంది. ఇందులో ప్రియాంకా మోహన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. దసరా స్పెషల్ గా థియేటర్లలోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్న ఈ మూవీ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలయ్యాయి. తాజాగా చిత్ర బృందం ఫస్ట్ సింగిల్ ని లాంచ్ చేశారు. ఓజీ నుంచి 'ఫైర్ స్టార్మ్' అంటూ సాగే ఫస్ట్ సాంగ్ లిరికల్ వీడియోని శనివారం సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేశారు. ఎస్.థమన్ కంపోజ్ చేసిన ఈ పాట ఫ్యాన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. సినిమాలో పవన్ కళ్యాణ్ పోషిస్తున్న ఓజాస్ గంభీర పాత్రను ఎలివేట్ చేసేలా ఈ పాటని రూపొందించారు. హీరో శింబు పాడిన ఈ సాంగ్ లో తెలుగు, ఇంగ్లీష్, జపనీస్ కలబోసిన లిరిక్స్ వినిపించడం గమనార్హం.

# ఎప్పటికీ నేను మీ ఫ్యాన్ బాయ్‌నే..



'జవాన్' చిత్రానికి గాను షారుఖ్ ఖాన్ ఉత్తమ నటుడిగా, శిల్పా రావు ఉత్తమ గాయనిగా జాతీయ అవార్డులు గెలుచుకోవడంతో, దర్శకుడు అట్లీ సోషల్ మీడియాలో భావోద్వేగ లేఖ రాశారు. "షారుఖ్ సార్, ఈ ప్రయాణం లో మీతో భాగస్వామిగా ఉండడం గొప్ప అనుభూతి. నన్ను నమ్మి జవాన్ బాధ్యత ఇచ్చి నందుకు ధన్యవాదాలు. ఇది నా మొదటి ప్రేమ లేఖ మాత్రమే.. ఇంకా చాలా ఉంటాయి" అన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ , కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్లో వచ్చిన ' జవాన్ ' ఎంత పెద్ద బ్లాక్‌బస్టర్ అయిందో తెలిసిందే. రూ.వెయ్యి కోట్లకు పైగా కలెక్షన్లతో ఇండియన్ బాక్సాఫీస్‌ని షేక్ చేసింది. అందులో షారుఖ్ నటనకి, అట్లీ టేకింగ్‌కి ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. స్టోరీ రొటీన్ కమర్షియల్ అంశాలతోనే ఉన్నా ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా తీయడంతో అట్లీ గ్రాండ్ సక్సెస్ అయ్యాడు. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 71వ జాతీయ ఫిల్మ్ అవార్డులో ఈ చిత్రం సత్తా చాటింది. ఇక ఇదే మూవీలో 'చలేయా' పాట పాడిన సింగర్ శిల్పారావుకి జాతీయ ఉత్తమ గాయనిగా అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆ చిత్ర దర్శకుడు అట్లీ సోషల్ మీడియా వేదికగా షారుఖ్ ఖాన్‌తో పాటు జవాన్ టీమ్‌కి శుభాకాంక్షలు చెబుతూ భావోద్వేగ లేఖ రాశారు. "జవాన్' చిత్రానికి షారుఖ్ సార్ జాతీయ అవార్డుకి ఎంపిక కావడాన్ని చూసి చాలా సంతోషంగా ఉంది. మీ ప్రయాణంలో భాగం కావడం నాకు భావోద్వేగంగాను, స్ఫూర్తిగాను అనిపిస్తోంది. నన్ను నమ్మి ఈ సినిమా ఇచ్చినందుకు ధన్యవాదాలు ఇది నేను నేను రాసిన నా తొలి ప్రేమలేఖ మాత్రమే కాదు ఇంకా చాలా ఉంటాయ్. అలాగే 'చలేయా' పాటతో ఉత్తమ గాయనిగా జాతీయ అవార్డు గెలుచుకున్న సింగర్ శిల్పా రావుకి అభినందనలు. ఈ సినిమా ప్రయాణంలో మాతో నడిచిన సంగీత దర్శకుడు అనిరుధ్, గౌరీ ఖాన్ మేడమ్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, పూజా దాద్లానీ, గౌరవ్ వర్మ, కరుణ బద్వాల్, ఆలిఫ్ సర్, నా టీమ్ సభ్యులు జికే విష్ణు, లివింగ్‌స్టన్ రూబెన్, ముత్తురాజ్ తంగవేల్, కునాల్ రాజన్, నా దర్శకత్వ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నాను. నా జీవితంలో అత్యంత ముఖ్యమైన క్షణాల్లో ఇదీ ఒకటి. షారుఖ్‌కి దగ్గర కావడం ఆ దేవుడి దయలా అనిపిస్తోంది. ఒక ఫ్యాన్ బాయ్‌లా మీతో కలిసి పనిచేయడం, మిమ్మల్ని మాస్ మోడ్‌లో ప్రజెంట్ చేయడం దేవుడిచ్చిన వరంలా భావిస్తున్నారు. ఇంతకంటే ఎక్కువేమీ కోరుకోను. ఇది నాకు చాలా ఎక్కువ. ఎప్పటికీ నేను మీ బెస్ట్ ఫ్యాన్ బాయ్‌నే సార్. లవ్ యూ, లవ్ యూ, లవ్ యూ.' అంటే తన భావాలను, సంతోషాన్ని లేఖలో ప్రస్తావించాడు అట్లీ.

# మారువేషంలో రష్మిక..



విజయ్ దేవరకొండ, రష్మిక మందనల బంధంపై చాలాకాలంగా వార్తలు వస్తున్నాయి. ఇద్దరూ డేటింగ్ లో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని ప్రచారం సాగుతోంది. ఇలాంటి టైంలో రిలీజైన 'కింగ్డమ్' సినిమా విజయం సాధించడంతో విజయ్ తో పాటుగా రష్మిక కూడా చాలా హ్యాపీగా ఉంది. సినిమా విడుదలకు ముందు ఎగ్జైట్మెంట్ తో ట్వీట్ చేసిన నేషనల్ క్రష్.. సినిమా చూసిన తర్వాత 'మనం కొట్టినం' అంటూ పోస్ట్ చేసింది. అయితే విజయ్ దేవరకొండని చూడటానికి రష్మిక మారువేషంలో వెళ్లిందనే విషయాన్ని నిర్మాత నాగవంశీ రివీల్ చేశారు.

టాలీవుడ్ హీరో హీరోయిన్లు విజయ్ దేవరకొండ, రష్మిక మందనల బంధం గురించి లెక్కలేనన్ని వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఆన్ స్క్రీన్ లో రొమాన్స్ చేసిన ఈ జంట.. ఆఫ్ స్క్రీన్ లో ప్రేమాయణం సాగిస్తున్నట్లుగా కొంతకాలంగా రూమర్స్ వినిపిస్తున్నాయి. ఎన్ని వార్తలు వచ్చినా వీరిద్దరూ ఇంతవరకూ తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించలేదు. అలా అని పుకార్లను ఖండించనూ లేదు. కానీ ఒకరికొకరు సపోర్టుగా నిలుస్తుంటారు.. సోషల్ మీడియాలో ఒకరిని ఉద్దేశించి మరొకరు పోస్టులు పెడుతుంటడంతో వీరి మధ్య స్నేహానికి మించిన బంధం ఉందని సినీ అభిమానులు భావిస్తున్నారు. అయితే విజయ్ ని బిగ్ స్క్రీన్ మీద చూడటానికి రష్మిక పెద్ద రిస్క్ చేసినట్లు తెలుస్తోంది.

విజయ్ దేవరకొండ హీరోగా నటించిన 'కింగ్డమ్' సినిమా గురువారం వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. దీనికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. అక్కడక్కడా లోటు పాట్లు ఉన్నప్పటికీ, ఓవరాల్ గా సినిమా బాగుందనే మౌత్ టాక్ జనాల్లోకి వెళ్లిపోయింది. కలెక్షన్స్ కూడా బాగానే వస్తున్నాయి. ఈ విజయంతో విజయ్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. అతనితో పాటుగా నేషనల్ క్రష్ రష్మిక మందన కూడా చాలా హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. ఎదుకంటేఇది చాలా ఏళ్ల తర్వాత రౌడీ బాయ్ కి దక్కిన విజయం. అందుకే సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

'కింగ్డమ్' విడుదలకు ముందు విజయ్ దేవరకొండలో ఫైర్ చూడటానికి జులై 31 వరకూ ఆగలేకపోతున్నానని ఎంతో ఎగ్జైట్మెంట్ ఎక్స్ లో పోస్ట్ పెట్టిన రష్మిక.. సినిమా రిలీజైన తర్వాత "మనం కొట్టినం" అంటూ ట్వీట్ చేశారు. "విజయ్.. నీకూ, నిన్ను ప్రేమించే వారందరికీ ఇది ఎంత కీలకమైందో నాకు తెలుసు" అని రాసుకొచ్చారు. దానికి రౌడీ బాయ్ స్పందిస్తూ మనం కొట్టినం అంటూ రెడ్ హార్ట్ ఎమోజీని పోస్ట్ చేశారు. ఈ పోస్టులు వీరిద్దరి మధ్య బంధం ఎంత బలమైందో చూపిస్తుందని నెటిజన్లు కామెంట్స్ చేశారు.

ఇక విజయ్ దేవరకొండ నటించే ప్రతీ సినిమా బ్లాక్ బస్టర్ కావాలని కోరుకునే రష్మిక మందన.. 'కింగ్డమ్' చిత్రాన్ని రిలీజ్ రోజే చూసేసిందట. అది కూడా మారువేషంలో థియేటర్లు వెళ్లి మరీ చూశారట. ఈ విషయాన్ని నిర్మాత సూర్యదేవర నాగవంశీ బయటపెట్టారు. పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్ లో భాగంగా విజయ్, నాగ వంశీ లేటెస్టుగా ఓ రౌండ్ టేబుల్ ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా రష్మిక పెట్టిన మనం కొట్టినం ట్వీట్ ప్రస్తావన వచ్చింది. దీంతో నాగవంశీ ఓపెన్ అయిపోయి విజయ్ కి రష్మిక ఎంత పెద్ద ఫ్యాన్స్ అనే విషయాన్ని వెల్లడించారు.

"హైదరాబాద్ లోని శ్రీరాములు థియేటర్లో కింగ్డమ్ సినిమా ప్రీమియర్ షో చూడటానికి రష్మిక చాలా ట్రై చేశారు. కానీ ఆమె వస్తే పబ్లిక్ తో ఇబ్బంది అవుతుందని అనుమతి ఇవ్వలేదు. దాంతో ఆవిడ దొంగతనంగా ఎవరికీ తెలియకుండా, మారువేషంలో భ్రమరాంబ థియేటర్ కు వెళ్లి సినిమా చూసి వచ్చారు. ఆవిడ విజయ్ దేవరకొండకి అంత పెద్ద. మీరేమో ఇంకా ట్వీట్ల దగ్గరే ఆగిపోయారు. ఇవన్నీ ఎవరికి తెలియదు చెప్పండి" అని నాగ వంశీ తెలిపారు. ఆ సమయంలో శుభవార్త ఎప్పుడు చెబుతారని మీడియా మిత్రులు అడగ్గా.. "ఫస్ట్ సినిమాని ఎంజాయ్ చేద్దాం" అంటూ దేవరకొండ విజయ్ నవ్వేశారు. ఎలాగూ విజయం దక్కింది కాబట్టి విజయ్ ఆ శుభవార్త ఏంటో చెప్తారేమో చూడాలి.



# వెలవెలబోయిన జులై బాక్సాఫీస్

జులై నెలలో విడుదలైన సినిమాలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా సందడి చేయలేదు. చాలా సినిమాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. నితిన్ సినిమా 'తమ్ముడు' మరియు పవన్ కళ్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు' నిరాశపరిచాయి. ఓటీటీలో చూద్దాంలే అనుకున్నారేమే కానీ, మధ్యలో వచ్చిన చిన్నా చితక చిత్రాలను జనాలు పట్టించుకోలేదు. అయితే, నెలాఖరులో వచ్చిన విజయ్ దేవరకొండ 'కింగ్డమ్' మాత్రం మంచి టాక్ తెచ్చుకొని కాస్త ఊరటనిచ్చింది. మరి ఆగస్టు నెలలో బాక్సాఫీస్ కళకళలాడుతుందో లేదో చూడాలి.

జులై బాక్సాఫీస్ ముగిసిపోయింది. ప్రతీ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు కొత్త కొత్త సినిమాలు వచ్చాయి కానీ.. వాటిల్లో ఆకట్టుకున్న చిత్రాలు మాత్రం చాలా అంటే చాలా తక్కువ ఉన్నాయి. మే నెలతో కంపేర్ చేసి చూస్తే, జులైలో సక్సెస్ రేట్ దారుణంగా పడిపోయింది. గడిచిన నెల రోజుల్లో స్ట్రెయిట్ తెలుగు సినిమాలు, చిన్నా చితక డబ్బింగ్ చిత్రాలు అన్నీ కలుపుకొని దాదాపు 20కి పైగా థియేటర్లలో రిలీజ్ అయ్యాయి. కానీ బాక్సాఫీస్ దగ్గర యునానిమస్ గా బ్లాక్ బస్టర్ గా నిలిచిన సినిమాలు మాత్రం లేవు. కాకపోతే నెలాఖరున వచ్చిన 'కింగ్డమ్' పాజిటివ్ టాక్ తెచ్చుకోవడం కలిసొచ్చిందని చెప్పాలి.

జూన్ చివరి వారంలో రిలీజైన 'కన్నప్ప' సినిమా జులై మొదటి వారంలో ఓ మోస్తరు వసూళ్లను రాబట్టింది. జులై 4న 'తమ్ముడు' సినిమా ఆడియన్స్ ముందుకు వచ్చింది. నితిన్ హీరోగా, దిల్ రాజు నిర్మాణంలో శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. వరుస ఫ్లాప్స్ లో ఉన్న నితిన్.. ఈ మూవీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర పెద్ద ఫెయిల్యూర్ గా నిలిచింది. మినిమమ్ ఓపెనింగ్స్ కూడా రాబట్టలేకపోయింది.

బొమ్మరిల్లు సిద్దార్థ్ నటించిన తమిళ డబ్బింగ్ సినిమా ఇది. విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ చిత్రానికి కలెక్షన్స్ మాత్రం పెద్దగా రాలేదు. ఇక బిగ్ బాస్ ఫేమ్ గౌతమ్ కృష్ణ నటించిన 'సోలో బాయ్'.. నవీన్ చంద్ర 'షో టైం' సినిమాలు కూడా జులై 4వ తేదీనే విడుదలయ్యాయి. ఇలా వచ్చి అలా వెళ్లిపోయాయి. వీటితో పాటుగా 'లోపలికి రా చెప్తా' అనే చిన్న సినిమా వచ్చింది కానీ.. ఆ విషయం కూడా ఎవరికీ తెలియలేదు.

### ఓ భామ.. వర్జిన్ బాయ్స్..

ఫస్ట్ వీక్ లో మొదలైన పరాజయాల పరంపర రెండో వారంలోనూ కొనసాగింది. జులై 11న విడుదలైన సుహాస్ 'ఓ భామ అయ్యో రామ' నిరాశ పరచగా.. ఆర్కే సాగర్ 'ది 100' సినిమాకి టాక్ బాగున్నా థియేటర్లకు జనాలు రాలేదు. డబ్బుల వర్షం కురిపిస్తామని చెప్పినా, ఐఫోన్ గిఫ్టుగా ఇస్తామని ప్రకటించినా 'వర్జిన్ బాయ్స్'ని ఎవరూ పట్టించుచులేదు. అదే రోజున 'దీర్ఘ ఆయుష్మాన్ భవ', 'పరమపద సోపానం' వంటి మరో రెండు సినిమాలు వచ్చినా, ఎవరూ అటు వైపు చూడలేదు.

### వైరల్ కాలేకపోయిన 'జూనియర్'..

మూడో వారంలో జులై 18న వచ్చిన 'జూనియర్' సినిమా విడుదలకు ముందే జనాల దృష్టిని ఆకర్షించింది. గాలి జనార్ధన రెడ్డి కొడుకు కిరీటి రెడ్డి, శ్రీలీల, జెనీలియా నటించిన సినిమా ఇది. దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన 'వైరల్ వయ్యారి' సాంగ్ వైరల్ అవ్వడం, ఎస్.ఎస్ రాజమౌళి కూడా ప్రమోషన్స్ లో పాల్గొనడంతో రిలీజ్ రోజు ప్రేక్షకులు థియేటర్లకు వచ్చారు. కానీ రొటీన్ సినిమా కావడంతో ఎక్కువ రోజులు నిలబడలేకపోయింది. 'మై బేబీ', 'కొత్తపల్లిలో ఒకప్పుడు', 'పోలీసువారి హెచ్చరిక' లాంటి సినిమాలొచ్చాయి కానీ, వేటికవే ఫ్లాపులుగా మిగిలాయి.

### నిరాశ పరిచిన వీరమల్లు..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరి హర వీరమల్లు' సినిమా జులై 27న విడుదలైంది. అయితే భారీ అంచనాల మధ్య థియేటర్లలోకి వచ్చినా ఈ సినిమాకి మిశ్రమ స్పందన లభించింది. అయినా సరే పవన్ క్రేజ్ వల్ల మంచి ఓపెనింగ్స్ వచ్చాయి.

కానీ ఫస్ట్ వీకెండ్ తర్వాత ఆక్యుపెన్సీ దారుణంగా పడిపోయింది. దీంతో పవన్ కెరీర్ లో 'అజ్ఞాతవాసి' రేంజ్ పరాజయంగా నిలిచిపోయిందని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే తర్వాతి రోజు వచ్చిన 'మహావతార్ నరసింహ' సినిమాకి హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. రోజు రోజుకు స్క్రీన్స్ పెంచుకుంటూ వెళ్ళింది.

### హిట్ టాక్ తెచ్చుకున్న కింగ్డమ్..

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన 'కింగ్డమ్' సినిమా జులై 31న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తొలి రోజు హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఫస్ట్ డే వరల్డ్ వైడ్ గా రూ.39 కోట్లు కలెక్ట్ చేసినట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇది ఎక్కడా దాకా వెళ్లి ఆగుతుందనేది మరో రెండు రోజుల్లో తేలిపోతుంది.

ఓవరాల్ గా జులైలో బాక్సాఫీస్ దగ్గర పెద్దగా సందడి కనిపించలేదనే చెప్పాలి. కాకపోతే చివర్లో వచ్చిన కింగ్డమ్ కాస్త ఊపిరిపోసింది. మరి ఆగస్టులో టాలీవుడ్ బాక్సాఫీస్ పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

# మీ ఆడోళ్లని అంటే ఊరుకుంటారా..



సినీనటి అనసూయ భరద్వాజ్ మళ్లీ వార్తల్లోకి ఎక్కింది. బహిరంగ వేదికగా వేలాది మంది చూస్తుండగా 'చెప్పు తెగుద్ది' అంటూ కొందరు యువకులకి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. న్యూస్ రీడర్‌గా ప్రస్థానం మొదలుపెట్టి బుల్లితెర యాంకర్ నుంచి సినీనటిగా మారిన అనసూయ నిత్యం ఏదొక రకంగా ట్రోల్‌కి గురవుతుంటుంది. ఆమె ధరించే దుస్తులు, స్టైల్ పట్ల కొందరు అభిమానాన్ని వ్యక్తం చేస్తుంటే, మరికొందరు విమర్శలు చేస్తుంటారు. ఇద్దరు పిల్లల తల్లివి నీకు ఎక్స్‌పోజింగ్ అవసరమా అంటూ కొందరు నెటిజన్లు ఆమెను దుర్భాషలాడుతుంటారు. ఇక ఆమె పెట్టే పోస్టులు, వీడియోలే కాదు కామెంట్స్ కూడా సరే వైరల్ అవుతుంటాయి. తనపై ఎంత ట్రోలింగ్ జరిగినా అనసూయ అస్సలు భయపడదు. తనను విమర్శించేవాళ్లకు అదే స్థాయిలో సమాధానం ఇస్తుంటుంది. సోషల్ మీడియాలో భారీ నెగిటివిటీని ఎదుర్కొనే అనసూయ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన గురించి అడ్డదిడ్డంగా మాట్లాడితే ఊరుకోనని.. అందుకే 30 లక్షల మంది ఫాలోవర్లని బ్లాక్ చేశానని తెలిపింది. నీ అకౌంట్‌ని ఫాలో అయ్యేవారే తక్కువ.. అలాంటి 30లక్షల మందిని ఎలా బ్లాక్ చేశావంటూ నెటిజన్లు మళ్లీ ట్రోలింగ్ మొదలుపెట్టారు. తన గ్లామర్‌తో ఎంతోమందిని అభిమానులుగా చేసుకున్న అనసూయ అటు సినిమాలు, ఇటు ప్రమోషన్లతో రెండుచేతులా సంపాదిస్తుంటుంది. తెలుగు రాష్ట్రాల్లో అనేక షాపింగ్ మాల్స్ ఓపెనింగ్‌కి ఆమెను ఆహ్వానిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆమె ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కి వెళ్లింది. అక్కడికి వచ్చిన వారిని ఉద్దేశిస్తూ అనసూయ మాట్లాడుతుండగా ముందు వరుసలో ఉన్న కొందరు ఆకతాయిలు ఆమెను కామెంట్లు చేశారు. దీంతో చిర్రెత్తుకొచ్చిన ఆమె 'చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య, కుటుంబ సభ్యులను ఇలాగే కామెంట్లు చేస్తే ఊరుకుంటారా.. ఎదుటి వాళ్లకి మర్యాద ఇవ్వడం నేర్చుకోండి.. మీ ఇంట్లో నేర్పలేదా' అంటూ తీవ్రస్థాయిలో మండిపడింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

# పదేళ్ల కష్టానికి ప్రతిఫలం దక్కింది

సంచలన చిత్రం 'ది కేరళ స్టోరీ'కి రెండు జాతీయ అవార్డులు లభించాయి. ఉత్తమ దర్శకుడిగా సుదీప్తో సేన్, ఉత్తమ ఛాయాగ్రాహకుడిగా పసంతను మొహపాత్రో అవార్డులను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సుదీప్తో సేన్ మాట్లాడుతూ, "ఈ అవార్డు పదేళ్ల ప్రయాణానికి గుర్తింపు. చిత్రాన్ని మొదట మత పరంగా చూశారు కానీ రిలీజ్ అయ్యాక అందరికీ కనెక్ట్ అయ్యింది. థియేటర్, ఓటీటీలో భారీ స్పందన వచ్చింది. ఊహించిన దానికంటే ఎక్కువ విజయం సాధించింది' అని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 71వ జాతీయ ఫిల్మ్ అవార్డులపై మిశ్రమ స్పందన లభిస్తోంది. అర్హత కలిగిన చిత్రాలకే అవార్డులు ఇచ్చారని కొందరు అంటుంటే.. మరికొందరేమో కొన్ని మంచి చిత్రాలను పట్టించుకోలేదని అంటున్నారు. ముఖ్యంగా మలయాళంలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన 'ఆడు జీవితం' చిత్రానికి కనీసం ఒక్క అవార్డు కూడా ఇవ్వకపోవడంపై కొందరు మండిపడుతున్నారు. ఈసారి అవార్డులు ప్రతిభను చూసి కాకుండా పైరవీలతో ఎక్కువగా ఇచ్చినట్లు అర్థమవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని సినిమాలకు అవార్డులు ఇవ్వనందుకు విమర్శలు వినిపిస్తుంటే.. ఓ చిత్రానికి రెండు అవార్డులు రావడం కాంట్రవర్సీగా మారింది. అదే ' ది కేరళ స్టోరీ '. ఈ చిత్రానికి సంబంధించి ఉత్తమ దర్శకుడిగా సుదీప్తో సేన్, ఉత్తమ ఛాయగ్రాహణం విభాగాల్లో పసంతను మొహపాత్రో అవార్డు సొంతం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శలు గుప్పిస్తున్నారు. కేరళ రాష్ట్ర పరువు తీసేలా తెరకెక్కించిన ఈ చిత్రానికి అవార్డులు ఇవ్వడం సిగ్గుచేటన్నారు.

ఓ వైపు 'ది కేరళ స్టోరీ'కి అవార్డులు ఇవ్వడంపై ఇలాంటి కామెంట్స్ వినిపిస్తుండగా.. ఆ చిత్ర యూనిట్ మాత్రం హర్షం వ్యక్తం చేస్తోంది. తాము పడ్డ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని అంటున్నారు డైరెక్టర్ సుదీప్తో సేన్.. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మా పదేళ్ల పోరాటానికి, కష్టానికి నిదర్శనం ఈ అవార్డు. జాతీయ ఉత్తమ చిత్రంగా అవార్డు వచ్చి ఉంటే ఇంకా సంతోషించేవాణ్ణి. ముందుగా దీన్ని ఓ మతానికి వ్యతిరేకంగా తీసిన సినిమా అనుకున్నారు. చూశాక చాలామంది తమ అభిప్రాయం మార్చుకున్నారు. దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణ వల్లే పెద్ద హిట్ అయింది. సినీ ప్రియులు ఈ చిత్రం గురించి ఇప్పటికే సోషల్‌మీడియాలో చర్చిస్తూనే ఉంటారు. ఓటీటీలోకి వచ్చే మరింత మందికి చేరువైంది. దాదాపు 35 వారాలు ఈ సినిమా టాప్ 10లో కొనసాగడం ప్రేక్షకులు మాపై చూపించిన ప్రేమకు నిదర్శనం. పదేళ్ల పాటు చేసిన పరిశోధనకు, పోరాటానికి దక్కిన ప్రతిఫలమే ఈ అవార్డు. తీస్తున్నప్పుడు ఇంతపెద్ద హిట్ అవుతుందని ఊహించలేదు' అని చెప్పుకొచ్చారు.



'ది కేరళ స్టోరీ' చిత్రానికి జాతీయ అవార్డులు రావడంపై హీరోయిన్ ఆదా శర్మ కూడా స్పందించారు. ' ఈ మూవీలో నటించడం నా అదృష్టం. తెరపై చూస్తున్నప్పుడు నేను కూడా ఎంతో భావోద్వేగానికి గురయ్యా. నాలాగే ఎంతోమంది ఆలోచనలో పడ్డారు. ఎంతోమంది ట్రోల్ చేసినా అవన్నీ పట్టించుకోకుండా ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. మా చిత్రానికి జాతీయ అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉంది' అన్నారు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,